సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శనివారం, 28 జూన్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 180
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM




## జీవితకాలం ముగిసిన వాహనాలకు షాక్

ఇంధనం నిలిపవేసేందుకు సర్కార్ సన్నాహాలు

న్యూఢిల్లీ,జూన్27(సాక్ష్యం): జీవితకాలం ముగిసిన వాహనాలకు ఢిల్లీ ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. ఆ వాహనాలకు జూలై 1, 2025 నుండి ఆయిల్ పంపుల వద్ద ఇంధనాన్ని నిషేధించేందుకు ఢిల్లీ ప్రభుత్వం రెడీ అయ్యింది. అలాంటి వాహనాలకు ఇంధనాన్ని నింపకుండా

మిగతా 2 లో..



## 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

అహ్మదాద్ వేదికగా క్రీడా పోటీల నిర్వహణ వివరాలు వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ,జూన్27(సాక్ష్యం): ప్రపంచ పోలీసు క్రీడల ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైంది. ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు అహ్మదాబాద్ వేదిక కానుంది. ఈ క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా

మిగతా 2 లో..



# ఎన్నికలు ఎందుకు నిర్వహించట్లేదు?

## పురపాలక ఎన్నికలపై హైకోర్టు ఆగ్రహం

## తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జరీ

## విచారణ వచ్చే నెల 11కి వాయిదా

హైదరాబాద్,జూన్27(సాక్ష్యం): పురపాలక ఎన్నికలపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నిర్మల్ పురపాలక సంఘం పాలకవర్గానికి గడువు ముగిసినప్పటికీ ఎన్నిక నిర్వహించలేదని ఎస్.రాజేందర్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి విచారణ చేపట్టారు.మార్చి 25వ తేదీతో నిర్మల్ పురపాలక సంఘం గడువు ముగిసిందని, అయినా ఎన్నికలు నిర్వహించలేదని పిటిషనర్ తరపు న్యాయవాది నరేష్ రెడ్డి వాదించారు. పురపాలకానికి గడువు ముగిసే సమయానికి ఆర్నెల్ల ముందే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాల్సి ఉన్నా ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం మాత్రం ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. ఇది రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని నరేష్ రెడ్డి వాదించారు.సంబంధిత అధికారుల నుంచి తగిన వివరాలు తీసుకుంటామని ప్రభుత్వం తరపు న్యాయవాది, రాష్ట్ర ఎన్నికల సంఘం తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. సకాలంలో ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదో కారణం తెలపాలన్న హైకోర్టు ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జులై 11వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు తెలంగాణ హైకోర్టులో స్థానిక సంస్థల ఎన్నికలపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన తుది తీర్పును ఈ నెల 25న న్యాయస్థానం వెలువరించింది. గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 నెలల్లో నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీలైనంత త్వరగా 30 రోజుల్లో వార్డుల విభజన పూర్తిచేసి, ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి సూచించిన విషయం తెలిసిందే.

## భూ కేటాయింపు రద్దు

- తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు
- ఐఏఎంసీకు కేటాయించిన భూమి జీవో రద్దు

హైదరాబాద్,జూన్27(సాక్ష్యం): తెలంగాణ హైకోర్టు ంచలన నిర్ణయం ప్రకటించింది. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ ఐఏఎంసీకు చేసిన భూ కేటాయింపులను హైకోర్టు రద్దు చేసింది. ఐఏఎంసీ భూకేటాయింపుతో పాటు, ప్రస్తుత భవనం నిర్వహణ కోసం జారీ చేసిన జీఓలను కూడా హైకోర్టు కొట్టేసింది. హైదరాబాద్ రాయదుర్గంలోని సర్వే నెంబరు 83/1లో 3.5 ఎకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ జారీ చేసిన జీఓను హైకోర్టు కొట్టేసింది. ఐఏఎంసీకి భూమిని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. న్యాయవాది కె.రఘునాథ్‌రావు, వెంకటరామ్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యాలపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్లపై జనవరిలో వాదనలు ముగిశాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ సంస్థకు భూకేయింపు చేశారని న్యాయవాది రఘునాథ్ రావు కోర్టుకు తెలిపారు. ఐటీ కారిడార్‌లో రూ.350 కోట్ల విలువ చేసే భూమిని సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కేటాయించారని వాదించారు. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే పలు అంతర్జాతీయ సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి దోహదపడుతుందని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. వివాదాలు కేవలం న్యాయస్థానాల్లో నే కాకుండా.. బయట కూడా పరిష్కరించుకోవచ్చని న్యాయస్థానాలే చెబుతున్నా యన్నారు. ఐఏఎంసీ వల్ల వివాదాలు పరిష్కారమైతే కోర్టులపై

మిగతా 2 లో..



# అట్టహాసంగా పూరీ రథయాత్ర

## పూరీ పురవీధుల్లో తండోపతండాలుగా జనం

## హైదరాబాద్‌లోనూ ఘనంగా సాగిన రథయాత్ర

## పూరీని తలపించిన హైదరాబాద్ నగర వీధులు

ఒరిస్సా,జూన్27(సాక్ష్యం): జగన్నాథ రథయాత్ర మొదలవుతుంది. సుందరరరథంపై కొలువుదీరిన జగన్నాథుడు, ఆయన సోదరుడు బలభద్రుడు, సోదరి దేవి సుభద్రలు గుండిచా ఆలయానికి ఊరేగింపుగా తరలివెళతారు. ఇక్కడ జగన్నాథుడు, బలభద్రుడు, దేవి సుభద్రలు వారం రోజుల పాటు సేదతీరతారు. ఆ తర్వాత బహుదా యాత్ర ద్వారా ప్రధాన ఆలయానికి తిరిగి వస్తారు. కాగా, ఈ భారీ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రభుత్వ యంత్రాంగం అత్యాధునిక భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసింది. పదివేలకు పైగా సిబ్బందిని తీరం వెంట మోహరించింది. కీలక ప్రాంతాలలో కెమెరాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడానికి ఒడిశా పోలీసులు ఎనిమిది కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు దళాలతో సహా

మిగతా 2 లో..

## సమస్యలపై స్పందించకుంటే 30న ధర్నా

### జూడాల ప్రకటన

3 లో

## తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సెలింగ్

# షెడ్యూల్ విడుదల

- నేటినుండి జులై 7 వరకు స్లాట్ బుకింగ్‌కు అవకాశం
- జులై 18 నాటికి తొలి దశ సీట్ల కేటాయింపు పూర్తి
- జులై 25 నుంచి రెండో విడత కౌన్సెలింగ్ మొదలు

హైదరాబాద్,జూన్27(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోరుకుంటున్న విద్యార్థుల కోసం ఒక ముఖ్యమైన ప్రకటన వెలువడింది. తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. ఈ సంవత్సరం ప్రవేశ ప్రక్రియను మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మొదటి విడత కౌన్సెలింగ్‌లో భాగంగా, స్లాట్ బుకింగ్ ప్రక్రియ శనివారం (జూన్ 28) ప్రారంభమై జులై 7వ తేదీ వరకు కొనసాగుతుంది. విద్యార్థులు తమకు అనువైన స్లాట్‌ను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తరువాత, జులై 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. విద్యార్థులు ఎంచుకున్న ఆప్షన్ల ఆధారంగా, జులై 14, 15 తేదీల్లో మాక్ సీట్ల కేటాయింపు ఉంటుంది. జులై 18వ తేదీలోపు మొదటి విడత సీట్లను కేటాయించి ప్రవేశ ప్రక్రియను పూర్తి చేస్తారు. మొదటి విడత కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత, రెండవ విడత ప్రక్రియను జులై 25 నుంచి ప్రారంభించనున్నారు. రెండవ విడతలో భాగంగా జులై 26న ధృవపత్రాల పరిశీలన ఉంటుంది. అదేవిధంగా,

మిగతా 2 లో..



## న్యూస్ ఛానల్ యాంకర్ ఆత్మహత్య

### తన నివాసంలో ఫ్యానుకు ఉరేసుకుని మృతి

హైదరాబాద్,జూన్27(సాక్ష్యం): హైదరాబాద్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ తెలుగు న్యూస్ ఛానల్ యాంకర్ స్వేచ్ఛ వోటార్కర్ (40) ఆత్మహత్య చేసుకున్నారు. శుక్రవారం రాత్రి చిక్కడపల్లిలోని తన నివాసంలో ఆమె బలవన్మరణానికి పాల్పడటం జర్నలిస్టు వర్గాలను దిగ్భ్రాంతికి గురిచేసింది. చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్

మిగతా 2 లో..



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించండి

## బిల్లులను త్వరగా ఆమోదించేలా చొరువ తీసుకోండి

## కేంద్రమంత్రి అథవాలేను కోరిన ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్,జూన్27(సాక్ష్యం): తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి తెలంగాణ అసెంబ్లీ నుంచి రాష్ట్రపతి ఆమోదానికి పంపించిన బిల్లులను త్వరగా ఆమోదించేలా చొరువ తీసుకోవాలని కేంద్ర సామాజిక న్యాయ శాఖ సహాయ మంత్రి రాందాస్ అథవాలేకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ వచ్చిన కేంద్రమంత్రి అథవాలే ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి చేస్తున్న బీసీ ఉద్యమం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై చర్చించారు. అదే సమయంలో బీసీ బిల్లులను రాష్ట్రపతి ఆమోదించడానికి చొరువ తీసుకోవాలని వినతి పత్రం

మిగతా 3 లో..

## పెద్దపల్లి ఆర్‌వోబీ వద్ద విరిగిన క్లస్టర్

- ఎక్కడికక్కడే నిలిచిపోయిన రైళ్లు

హైదరాబాద్,జూన్27(సాక్ష్యం): పెద్దపల్లి ఆర్‌వోబీ వద్ద క్లస్టర్ విరిగిపోయి గడ్డర్లు కుంగడంతో ఖాజీపేట-బల్లార్షా రూట్‌లో ఆయా రైల్వేస్టేషన్లలో రైళ్లు ఎక్కడికక్కడే నిలిచి పోగా, కొన్ని రైళ్లను కొన్ని స్టేషన్ల వరకే పరిమితం చేశారు.గడ్డర్లు కుంగడంతో ఖాజీపేట-బల్లార్షా రూట్‌లో ఆయా రైల్వేస్టేషన్లలో రైళ్లు ఎక్కడికక్కడే నిలిచి పోగా, కొన్ని రైళ్లను కొన్ని స్టేషన్ల వరకే

మిగతా 3 లో..



## మంజీరా డ్యామ్‌కు పగుళ్లు..!

- వాస్తవం లేదని స్పష్టం చేసిన ఇరిగేషన్ శాఖ
- బ్యారేజీని పరిశీలించిన ముఖ్య కార్యదర్శి
- చిన్నపాటి మరమ్మతులేనని వివరణ

హైదరాబాద్,జూన్27(సాక్ష్యం): మంజీరా డ్యామ్‌కు పగుళ్లు వచ్చాయంటూ కొద్ది రోజులుగా జరుగుతోన్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా స్పష్టం చేశారు. ఈ వార్తలు పూర్తిగా నిరాధారమైనవని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన హామీ ఇచ్చారు. ఈ వదంతుల

మిగతా 3 లో..

# నిన్న జూరాల.. నేడు మంజీర

- సర్కార్ అసమర్థతకు నిదర్శనం
- పేద విద్యార్థుల ఆకలి మంటలు
- భోజనం పెట్టకుండా గోస పెడుతున్నారు
- మాజీమంత్రి కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్,జూన్27(సాక్ష్యం): జంటనగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీని కూడా ప్రమాదంలో పడేయడం అత్యంత ఆందోళనకరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కారు చేతకానితనంతో జూరాల ప్రాజెక్టును డేంజర్‌లోకి నెట్టిన సంఘటనకు 24 గంటలు గడవకముందే ఈ ఘటన

మిగతా 3 లో..

# ఫోన్ ట్యాపింగ్‌లో డైలీ సీరియల్

- అనవసర నేతలను విచారిస్తున్న సిట్
- ఫిర్యాదు చేసిన తనను మాత్రం దూరం పెట్టారు
- దుబ్బాక నుంచే ట్యాప్ అయినట్లు పలుమార్లు ఫిర్యాదు
- బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వెల్లడి



హైదరాబాద్,జూన్27(సాక్ష్యం): దుబ్బాక ఉప ఎన్నికలతోనే ఫోన్ ట్యాపింగ్ ప్రారంభమైందని.. మొట్ట మొదటిసారిగా తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని డీజీపీకి

మిగతా 3 లో..

# సంపాదకీయం

## ప్రజల ఎజెండాను విస్మరిస్తున్న పాలకులు!

ప్రజల ఆకాంక్షలకోసం పోరాడుతాం...ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేస్తామని ఏర్పడ్డ ప్రాంతీయ పార్టీలు లక్ష్యాలను విస్మరించాయి. అధికారం రాకముందు ఒకలా, వచ్చిన తరవాత మరోలా వ్యవహరించి ప్రజలకు గుదిబండగా మారాయి. అధికారాన్ని కుటుంబ వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీతంగా అవినీతికి పాల్పడ్డాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల అవినీతి వ్యవహారాలే అని చెప్పు కోవాల్సిందే. ఈ క్రమంలో బిజెపి తన విధానాలు మార్చుకుంటే తప్ప మరింతగా నిలబడలేదు. ప్రజల్లో ఆందరణ పొందలేదు. ఉమ్మడి ఎపిలో బిఆర్ఎస్, వైకాపాలు ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపాయి. కానీ అప్పులు చేసి రాష్ట్రాలను కుప్ప చేసి వెళ్లాయి. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ కూడా అప్పులపైనే కాలం వెళ్లదీస్తోంది. అప్పులు చేయకుండా ముందుకు అడుగు వేయలేని దుస్థితిలో రాష్ట్రాలు ఉన్నాయి. ఉచిత పథకాలు, పందేరాలతో రోజురోజుకు ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదే పాలనగా, ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. మోడీ అవినీతి పాలన అంటూ బిజెపి ప్రచారం చేసుకుంటున్నా...ప్రజలకు ఒనగూరుతున్న ప్రయోజనాలు కానరావడం లేదు. నిత్యావసర ధరలు, నిరుద్యోగంపై చర్చించే దమ్ము లేదు. ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీలు ఇప్పుడు బలపడ్డా వారు కూడా మోడీ భజనలో తరించిపోతున్నారు. చంద్రబాబు, నితీశ్ కుమార్ ఈ కోవలోకి చెందినవారుగా చూడాలి. ఇకపోతే మోడీ తీసుకున్న కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాం పేలవంగా మారింది. ప్రజలు మోడీ పిలుపునకు పెద్దగా స్పందించడం లేదు. ఎమర్జెన్సీ గురించి ఇంకా మాట్లాడాల్సిన అవసరం లేదు. అయితే ఆనాటి చీకటి రోజులు అంటూ ఉపన్యాసాలు గుప్పిస్తున్నారు. అందుకే మొన్నటి పార్టమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు కొందరు మొగ్గు చూపారు. దీంతో ఆ పార్టీ బలమైన విపక్షంగా ఎదగింది. పథకాలు, ప్రజల ప్రయోజనాలు పట్టించుకుంటే కాంగ్రెస్ ఎదిగే అవకాశం లేకుండా పోయేది. కేవలం మోడీ హామీలు నినాదాలుగా మారుతున్నాయి. విధానాలు అటకెక్కుతున్నాయి. బిజెపి కన్నా కాంగ్రెస్ మేలన్న వాదన మెల్లగా బలోపేతం కావడానికి పరిస్తితులే కారణమని గుర్తించాలి. ఎన్‌డిఎ మిత్రపక్షాల అండతో మోడీ గద్దెనెక్కారు. అయినా మోడీ తన విధానాలు మార్చుకోవడం లేదు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు తేడా వస్తే మోడీని గద్దె దింపడానికి వెనకాడరని గుర్తించాలి. చంద్రబాబు గతంలో అలిగి కాంగ్రెస్ జెండా పట్టుకున్నారు. ఇలాంటి ఉదాహరణలు చాలా ఉన్నాయి. అందువల్ల మోడీ క్షేత్రస్థాయి సమస్యలపై దృష్టి సారించాలి. ఉదాహరణకు హైదరాబాద్ మెట్రో విస్తరణ, కంటోన్మెంట్‌లో రోడ్ల విస్తరణ వంటి విషయాల్లో ప్రజల అవసరాలను చూడాలి. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ప్రజల సమస్యలను విస్మరిస్తే బిజెపికి కీడు జరగగలదు. స్థాని క బిజెపి నేతలు కూడా అభివృద్ధికి సంబంధించి పనుల విషయంలో కీలకంగా ఉండాలి. కేవలం డబుల్ ఇంజిన్ సర్కారే శరణ్యమని కబుర్లు చెప్పడం మానుకోవాలి. మరోవైపు ప్రాంతీయ పార్టీలకు దర్యాప్తు సంస్థల పనితీరు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. కేజ్రీవాల్ తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్న వేళ గుజరాత్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఓ స్థానం గెలవడం ఆశ్చర్యం కలిగించక మానదు. ప్రస్తు పరిస్థితుల్లో ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. లేదా ప్రాంతీయ పార్టీలన్నీ కాంగ్రెస్ గొడుగు కిందకు చేరి బలంగా మారుతాయి. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపి, జనసేన కారణంగగా బిజెపి నిలదొక్కుకో గలిగింది. సొంతంగా ఇప్పుడు పోటీ చేసినా ఆ పార్టీకి ఒక్కసీటు కూడా రాదు. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్ట కాంగ్రెస్ పార్టీ, శివసేనలను చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్‌ను దెబ్బతీసారు. ఈ క్రమంలో ప్రజలకు మేలు చేసే విధంగా పాలనా తీరు మారాల్సి ఉంది. ప్రంతీయ పార్టీలకయినా, కాంగ్రెస్, బిజెపిలకయినా ఇదే వర్తిస్తుంది. ఇది గమనించని రోజు ఏ పార్టీ అయినా ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.

## సమస్యలపై స్పందించకుంటే 30న ధర్నా

### జూడాల ప్రకటన

హైదరాబాద్,జూన్27(సాక్ష్యం): తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ మంత్రి స్పందించకపోవడంతో ఈ నెల 30 నుంచి ధర్నా చేపట్టనున్నట్టు తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ నేతలు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం టీ జూడాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇసాక్ న్యూటన్ ఓ ప్రకటన విడుదల చేశారు. స్టైఫండ్ చెల్లింపులో జాప్యం, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం, బోధనా సిబ్బంది కొరత, స్కాలర్‌షిప్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులో ఆలస్యంపై ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రం అందజేసిన ఫలితం లేదన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 30 నుంచి చేపట్టిన ధర్నాలో రాష్ట్ర వ్యాప్తంగా జూడాలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

హైదరాబాద్,జూన్27(సాక్ష్యం): మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ÷ఖవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# అట్టహాసంగా పూరీ రథయాత్ర



మొదటిపేజీ తరువాయి..

సుమారు 10,000 మంది సిబ్బందిని మోహరించారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్సుపర్ల సాయంతో గ్రాండ్ రోడ్డు వెంబడి రక్షణ బాధ్యతలను చేపట్టారు. తీరప్రాంత భద్రతను కోస్ట్ గార్డ్, భారత నావికాదళం నిర్వహిస్తున్నాయి. భద్రతా కార్యకలాపాలను పర్యవేక్షించడానికి పూరీలో తొలిసారిగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను జగన్నాథులను ఉంచుతారు. ఆ తర్వాత తిరిగి జగన్నాథ ఆలయానికి తీసుకువచ్చి రెండు రోజులు భక్తుల సందర్శనార్థం బయట ఉంచుతారు. ఆ తర్వాత తిరిగి 11వ రోజు బలరాముడు, సుభద్ర, జగన్నాథులను గర్భ గుడిలోకి తీసుకెళ్తారు. పూరిలో ఏ సమయంలో అయితే జగన్నాథ రథయాత్ర ప్రారంభమైందో అదే సమయంలో హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఉన్నటువంటి ప్రారంభమవుతుంది. శతాబ్దాల చరిత గల ఆ దేవదేవుడికి ఏటా జరిపే ఈ రథయాత్ర నిత్యనూతన శోభితంగా కనిపిస్తుంది. శ్రీమహావిష్ణువు దారుబ్రహ్మగా కొలువుదీరిన పూరీ క్షేత్రంతో పాటు దేశవిదేశాల్లో ఈ జగన్నాథ రథచక్రాలు కదులుతాయి. ఆ దృశ్యాన్ని వీక్షించడాన్ని భక్తులు తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తారు. ఒరిస్సాలోని పూరీలో ఏ విధంగా జగన్నాథుని రథయాత్ర శైవులు శివుడిగా, శాక్తేయులు భైరవునిగా, బౌద్ధులు బుద్ధునిగా, జైనులు 'అర్హర్ధ'గా, అలేఖ్యులు శూన్య స్వరూపునిగా పూజిస్తారు. రథస్థం కేశవం దృష్ట్వా పునర్జనన విద్యతే' రథంపై విష్ణుమూర్తి ఊరేగుతున్న దృశ్యం వీక్షించిన వారికి పునర్జన్మ ఉండదని పురాణాలు చెబుతున్నాయి. అందునా పూరీలో జగన్నాథ రథోత్సవాన్ని శతాబ్దాల తరబడి నిర్వహిస్తున్నా నిత్యనూతనంగానే ఉంటుంది. ఏ ఆలయంలోనైనా ఉత్సవమూర్తులందరినీ ఒకే రథంలో తీసుకు వెళ్లడం సహజం. కానీ జగన్నాథుని ఆలయంలో మాత్రమే ముగ్గురు దేవతామూర్తులు జగన్నాథ, బలభద్ర, సుభద్రలను వేర్వేరు రథాల్లో ఊరేగిస్తారు. అన్నగారి రథం అగ్ర భాగాన ఉంటే.. ఆ తర్వాత చెల్లెలి రథం వెళుతుంది. జగన్నాథుని రథం వారిని అనుసరిస్తూ వెళ్తుంది. ఇది అన్నలకు సోదరి సుభద్రను .సు'భద్రం'గా చూసుకునే తీరును, 'చెల్లెలి'పై అనురాగాన్ని చాటిచెబుతుంది.జగన్నాథస్వామి రథాన్ని నందిఘోష' అంటారు. ఇది పదహారు చక్రాలతో 41 అడుగుల ఎత్తు ఉంటుంది. ఈ రథాన్ని తేరును తెలుపు, పసుపు వస్త్రాలతో అలంకరిస్తారు. ఈ రథాన్ని లాగే తాడును 'శంఖచూడ నాగ' అంటారు. ఇక బలభద్రుడి రథాన్ని 'తాళధ్వజం అంటారు. ఇది 14 చక్రాలతో 43 అడుగుల ఎత్తు కలిగి ఉంటుంది. ఈ రథాన్ని ఎరుపు, ఆకుపచ్చ వస్త్రాలతో అలంకరిస్తారు. దీనికి ఉపయోగించే తాడును. 'వాసుకీ నాగ' అంటారు. తర్వాత సుభద్ర రథాన్ని 'దర్పదళన్' అంటారు. ఇది 12 చక్రాలతో 42 అడుగులు ఎత్తును కలిగి ఉంటుంది. ఈ రథాన్ని ఎరుపు, నలుపు రంగుల వస్త్రాలతో అలంకరిస్తారు. దానికి వాడే తాడును 'స్వర్ణచూడ నాగ' అంటారు. ఇక్కడున్న ప్రతి రథానికీ 250 అడుగుల పొడవు, ఎనిమిది అంగుళాల మందంగల తాళ్లను కడతారు. వాటిని పట్టుకొనే జనం రథాన్ని ముందుకు లాగుతారు.



ఏర్పాటు చేశారు. బంజారాహిల్స్‌లో ఉన్నటువంటి జగన్నాథుని ఆలయంలో రథయాత్ర కన్నుల పండుగగా సాగింది. ఆలయంలో ఉన్నటువంటి బలరాముడు, సుభద్ర, జగన్నాథులను వేద మంత్రాలతో, మేల తాళాలతో రథాల మీదకు తీసుకొచ్చారు. ఆ తర్వాత భక్తుల సందర్శన అనంతరం రథాలు కదిలాయి. ముందుగా బలరాముని రథం కదలగా ఆ తర్వాత సుభద్ర రథం, ఆ తర్వాత జగన్నాథుని రథం కదిలాయి. పూరి టెంపుల్ నుంచి మొదలైన ఈ యాత్ర బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లోని కనకదుర్గమ్మ ఆలయం వరకు కొనసాగింది. తొమ్మిది రోజులపాటు కనకదుర్గమ్మ ఆలయంలో బలరాముడు, సుభద్ర, జగన్నాథ ఆలయంలో కూడా రథయాత్ర ప్రారంభమైంది. పూరిలో ఏ విధంగా రథయాత్ర సాగిందో.. అదే విధంగా ఇక్కడ కూడా కన్నుల పండుగ రథయాత్ర కొనసాగింది. భక్తులు వేల సంఖ్యలో పాల్గొనడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భారీగా రథయాత్రలో పాల్గొన్న భక్తులు రథాన్ని లాగడానికి పోటీపడ్డారు.ఆషాఢ మాసం వచ్చిందంటే చాలు..ప్రపంచంలోనే అతి ప్రాచీనమైన రథయాత్ర మొదలవుతుంది. ఆ జగన్నాథుని ప్రత్యక్షంగా దర్శించుకునేందుకు, ఆయన రథం మీద ఒక చేయి వేసేందుకు లక్షలాది ప్రజలు వేచి చూస్తుంటారు. ఆషాఢశుద్ధ విదియ రోజు ఈ రథయాత్ర సాగుతుందో అదే విధంగా హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లోని జగన్నాథుని ఆలయంలో కూడా రథయాత్ర సాగుతుంది. జగన్నాథుని ఆలయం అంటే అన్నాచెల్లెళ్ల ప్రేమకు నిదర్శనం. జగన్నాథుడు, సుభద్ర, బలరాముడు ఆలయంలో కొలువై ఉంటారు. జగన్నాథుడు, సుభద్ర, బలరాములు ముగ్గురు దేవత మూర్తులకు చెందిన రథాలు రథయాత్రలో సాగాయి. జగన్నాథుని రథయాత్రలో వేలాది మంది భక్తులకు పాల్గొన్నారు. బంజారాహిల్స్ లోని ఆలయంలో శ్రీకృష్ణుడు జగన్నాథస్వామిగా అన్న బలరాముడు, చెల్లెలు సుభద్రతో కొలువు తీరి ఉంటాడు.స్వామిని

## తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సెలింగ్

# షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

జులై 26, 27 తేదీల్లో వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునేందుకు విద్యార్థులకు అవకాశం ఇస్తారు. ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, జులై 30వ తేదీలోపు రెండవ విడత సీట్ల కేటాయింపును పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్యార్థులు ఈ తేదీలను జాగ్రత్తగా గమనించి, నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.



# ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

ములుగు,జూన్27(సాక్ష్యం): ఆదివాసీల ప ట్ల తన చిత్తశుద్ధిని శంకించాల్సిన పనిలేదని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు.ఆదివాసీల వ్యవహారంలో మావోయిస్టులు తనకు సంధించిన లేఖపై తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తానెప్పుడు మరిచి పోలేదన్నారు. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో మంత్రి సీతక్క విలేకర్లతో మాట్లాడుతూ.. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అటవీశాఖ అధికారులు తప్పా.. ఎవరూ ఆదివాసీల జోలికి వెళ్లడం లేదని మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. అయితే ఎవరు మాట్లాడినా నిజాలు మాట్లాడాలంటూ మావోయిస్టులకు ఆమె పరోక్షంగా సూచించారు. ఆదివాసీల వ్యవహారంపై శుక్రవారం ఉదయం మంత్రి సీతక్కకు మావోయిస్టులు లేఖ రాశారు. ఈ లేఖలో వారు ఏమన్నారంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేస్తున్న మాజీ మావోయిస్టు సీతక్క.. ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. జీవో 49 కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపె÷-టటెందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

# భూ కేటాయింపు రద్దు

మొదటిపేజీ తరువాయి..

కూడా భారం తగ్గుతుందన్నారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో జనవరిలో తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు శుక్రవారం వెలువరించింది. ఈ పిటిషన్లపై జనవరిలోనే వాదనలు ముగిశాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ సంస్థకు భూకేయింపు చేశారని న్యాయవాది రఘునాథ్ రావు కోర్టుకు తెలిపారు. ఐటీ కారిడార్‌లో రూ.350 కోట్ల విలువ చేసే భూమిని సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కేటాయించారని వాదించారు. ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్‌ను హైదరాబాద్ లో ఏర్పాటు చేస్తే పలు అంతర్జాతీయ సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి దోహదపడుతుందని అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. ఇలాంటి వివాదాలు కేవలం న్యాయస్థానాల్లోనే కాకుండా బయట కూడా చేసుకోవచ్చని న్యాయస్థానాలే చెబుతున్నాయని ఐఏఎంసీ వల్ల వివాదాలు పరిష్కారమైతే కోర్టులపై కూడా భారం తగ్గుతుందన్నారు. ఇరువైపుల వాదనలు ముగియడంతో జనవరిలో తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు, ఇవాళ తీర్పును వెలువరించింది. ఐఏఎంసీ భూకేటాయింపుతో పాటు ప్రస్తుత భవనానికి నిర్వహణ కోసం జారీ చేసిన జీవోలను కూడా హైకోర్టు కొట్టేసింది.




## జీవితకాలం ముగిసిన వాహనాలకు షాక్

మొదటిపేజీ తరువాయి..

ఉండేందుకు.. ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఆఃుఎఆఅ) ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరా సిస్టమ్‌ల సహాయంతో ఇంధన స్టేషన్‌లకు వచ్చే వాహనాలను పర్యవేక్షిస్తుంది. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ఆదేశం ప్రకారం, అన్ని జీవితకాలం ముగిసిన వాహనాలను వాటి రిజిస్ట్రేషన్ తో సంబంధం లేకుండా ఢిల్లీలో ఇంధనం నింపడంపై నిషేధం విధించనున్నారు. కాగా, నిబంధనల ప్రకారం, వాహన యజమానులు మొదటిసారి అఫిడవిట్ సమర్పించిన తర్వాత వారి కార్లను తీసుకెళ్లడానికి అనుమతించబడతారు. కానీ రెండవసారి.. అలాంటి వాహనాలను వెంటనే జప్తు చేస్తారు. ఢిల్లీ-ఔఅఖీ ప్రాంతంలో జీవితకాలం ముగిసిన వాహనాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. నివేదికల ప్రకారం, ఢిల్లీలో జీవితకాలం ముగిసిన బైకుల సంఖ్య 62 లక్షలు ఉండగా.. నాలుగు టైర్ల వాహనాల సంఖ్య 41 లక్షలు. ఇక, ఔఅఖీ (నేషనల్ క్యాపిటల్ రీజియన్)ను పరిగణనలోకి తీసుకుంటే.. హర్యానాలో సుమారు 27.5 లక్షల వాహనాలు, ఉత్తరప్రదేశ్‌లో 12.4 లక్షలు, రాజస్థాన్‌లో 6.1 లక్షల వాహనాలు జీవితకాలం ముగిసిపోయాయి. 2018లో, సుప్రీంకోర్టు ఢిల్లీలో 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలను, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాలను నిషేధించింది.

## 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. 'పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక కీడ్రలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి. 2007 నుంచి 2023 వరకు భారత పోలీసు సిబ్బంది 1400 పతకాలు గెలుచుకున్నారు' అని అమిత్ షా వివరించారు. ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికవడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా వివరాలు వెల్లడించారు. ప్రతి భారత పౌరుడికి ఇది గొప్ప గర్వకారణమని అమిత్ షా పేర్కొన్నారు. పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకుందని అమిత్ షా తెలిపారు. 2023 కెనడాలో జరిగిన 20 పోలీసు క్రీడల్లో 343 పథకాలను 133 మంది పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు. వీటిలో 224 బంగారు, 82 వెండి, 37 కాంస్య పథకాలు ఉన్నాయి. 2007 నుంచి 2023 వరకు 1400 పథకాలను భారత పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు.

## న్యూస్ ఛానల్ యాంకర్ ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి..

రాజు నాయక్ వెల్లడించిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్‌లోని తన ఇంట్లో శుక్రవారం రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో ఆమె బలవన్మరణానికి పాల్పడ్డారు. ఫ్యానుకు లుంగీతో ఉరేసుకుని ఆమె ప్రాణాలు విడిచినట్లు పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.ఐదేళ్ల క్రితం భర్త నుంచి విడాకులు తీసుకున్న స్వేచ్ఛ, తన కుమార్తె, ఒక స్నేహితుడితో కలిసి ఉంటున్నారు. అయితే, ఆ స్నేహితుడితో ఏర్పడిన వ్యక్తిగత విభేదాల కారణంగానే ఆమె ఈ తీవ్ర నిర్ణయం తీసుకుని ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఆమె మృతికి కచ్చితమైన కారణాలపై ఆరా తీస్తున్నారు.మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని,



పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. స్వేచ్ఛ తల్లి శ్రీదేవి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్వేచ్ఛ తల్లిదండ్రులు రాంనగర్‌లో నివసిస్తున్నారు. ఆమె తండ్రి శంకర్, ఉమ్మడి ఏపీలో పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడిగా, తల్లి శ్రీదేవి చైతన్య మహిళా సంఘంలోనూ క్రియాశీలకంగా పనిచేశారు. ఇటీవలే జరిగిన జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో స్వేచ్ఛ ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ) సభ్యురాలిగా ఎన్నికయ్యారు. యాంకర్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న స్వేచ్ఛ ఆకస్మిక మరణం పట్ల తోటి జర్నలిస్టులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.

## అభివృద్ధికి కేంద్రమంత్రి సహకారం అందించాలి

### ప్రజాప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని వెల్లడి
### ఒకేరోజు కార్యక్రమంలో నలుగురు మంత్రుల హాజరు
### హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

సిద్దిపేట,జూన్27(సాక్ష్యం): హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని.. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అక్కన్నపేట నుంచి జనగాం వరకు నాలుగు లైన్‌ల రోడ్డు త్వరలోనే వస్తుందని మంత్రి పొన్నం అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఎల్లమ్మ చెరువు అభివృద్ధి , ఇంజనీరింగ్ కాలేజ్, టూరిజ్ ప్రాజెక్ట్‌లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో మంత్రులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 'రెండు సంవత్సరాల కింద ఇదే వేదిక మీద బడి పండగ జరిగింది. అప్పుడు ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు , కేబినెట్ మంత్రుల సహకారంతో శాతవాహన యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ తరగతులు ఈ సంవత్సరం నుంచి ప్రారంభం అవుతున్నాయి. రూ.82.00 కోట్లతో 150 పడకల ఆరోగ్య కేంద్రాన్ని శంకుస్థాపన చేశాం. రూ.77.20 కోట్లతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారుల నుంచి నాలుగు వరుసల రహదారికి ఫేజ్ 2కు శంకుస్థాపన చేశాం. నూతనంగా 11.50 కోట్లతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాం. ఫేజ్ 1 త్వరలోనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు జరుగుతున్నాయి. నన్ను గెలిపించిన హుస్నాబాద్ ప్రజల గౌరవాన్ని పెంచుతా. హుస్నాబాద్‌ని అభివృద్ధి అన్నిరంగాల్లో ముందుంచుతా. ఇక్కడికి వచ్చిన మంత్రులు హుస్నాబాద్ అభివృద్ధికి అభయం ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో పంట పెట్టుబడి సహాయం, ఇందిరమ్మ ఇళ్లు, సన్నవడ్లకు రూ.500 బోనస్ ,రుణమాఫీ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ఇలా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం ప్రారంభించామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 250 పడకల ఆస్పత్రి, కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డుకు శంకుస్థాపన చేశామని అన్నారు. పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ వస్తే గౌరవెల్లి ప్రాజెక్ట్ వస్తుందని హుస్నాబాద్ అభివృద్ధి జరుగుతుందని ఆనాడే పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారని గుర్తుచేశారు. రూ.77 కోట్లతో హుస్నాబాద్ నుంచి సుందరగిరి వరకు ఫేజ్-2 కింద రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. 'సుందరగిరి నుంచి కొత్తపల్లి వరకు రూ.80 కోట్లతో నాలుగు వరుసల రహదారి వారం రోజుల్లో మంజూరు అవుతుంది.. దానికి పది రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుభరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించాం. ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మొదటి తేదీన జీతాలు ఇస్తున్నాం. రూ.21 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశాం. గత కేసీఆర్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు.. ఒక్క ప్రాజెక్ట్ నిర్మించలేదు. గత ప్రభుత్వం పదేళ్లలో గౌరవెల్లి ఎందుకు పూర్తి చేయలేదు.

# ఫోన్ ట్యాపింగ్‌లో డైలీ సీరియల్

మొదటిపేజీ తరువాయి..

అనేక సార్లు ఫిర్యాదు చేశానని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధంలేని కాంగ్రెస్ నాయకులను సిట్ పిలుస్తోందని.. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ అయ్యింది తనదన్నారు. మమ్మల్ని అడిగితే అన్ని వివరాలు ఇచ్చే వాళ్ళమన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో గాడిదగుడ్డు తప్ప చర్యలు ఉండవని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ మూలాఖత్ అయ్యాయని విమర్శించారు. ఫిర్యాదు చేసిన తమను సిట్ ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. రోజుకు ఒక్కరిని మాత్రమే విచారణ చేయడానికి ఇదేమైనా డైలీ సీరియలా అని ప్రశ్నించారు. ఆధారాలు ఇచ్చే వాళ్లను పక్కన పెట్టి డైలీ సీరియల్ నడుపుతున్నారని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రచార ఆర్భాటాలు తప్ప మరొక్కటి లేదని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. బెదిరింపు కాల్స్‌పై విచారణ జరుగుతుందని పోలీస్ ఉన్నతాధికారులు చెప్పారని తెలిపారు. నియోజకవర్గానికి వెళ్లినప్పుడు సమాచారం ఇస్తే ఎస్కార్ట్, ముగ్గురు సిబ్బందిని ఇస్తామన్నారన్నారు. కాంగ్రెస్ 18 మాసాల పాలనపై సమీక్షించుకోకుండా రోజుకొక కొత్త కథతో ముందుకు వస్తోందని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ మేయర్ ఐదు రూపాయల భోజనం పేరు మారుస్తున్నట్లు ప్రకటించారని.. అన్నపూర్ణ క్యాంటీన్ పేర్లను ఇందిరమ్మ పేరు పెట్టడం దౌర్భాగ్యమన్నారు. ఇందిరమ్మ పేరు చెబితే ఎమర్జెన్సీ గుర్తుకు వస్తుందనే ఇంగిత జ్ఞానం లేకుండా ఇందిరమ్మ పేరు పెడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మేయర్ దృష్టి పెట్టాల్సింది కుక్కల బెడద, సమస్యలపైన కానీ పేర్ల మార్పు మీద కాదు అంటూ హితవుపలికారు. పథకాల పేర్లు మార్చడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు తప్పితే ఇళ్ళు లేని వాళ్లకు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలకు సవాల్ విసురుతున్న.. ఇళ్లులేని వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారని నిరూపించాలన్నారు. రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామానికైనా వెళ్లి పరిశీలించాలన్నారు. 'కవిత ఎవ్వరూ.. కవిత బీసీనా. అధికారంలో ఉన్న పదేళ్లు ఎందుకు బీసీలు గుర్తుకురాలేదు. బీసీలకు అధ్యక్ష పదవి, ఎల్పీనేత పదవులు ఇవ్వకుండా బీసీ ఉద్యమం చేస్తామంటే ఎట్లా? మతపరమైన రిజర్వేషన్లు తొలగిస్తే.. రాజ్యాంగ సవరణ చేస్తాం' అని ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు.



## మంజీరా డ్యామ్‌కు పగుళ్లు..!

మొదటిపేజీ తరువాయి..

నేపథ్యంలో రాహుల్ బొజ్జా శుక్రవారం నేరుగా మంజీరా బ్యారేజీని సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించారు. డ్యామ్ నిర్మాణాన్ని, దాని పటిష్టతను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డ్యామ్ భద్రతపై నిపుణులతో కూడిన సేఫ్టీ కమిటీ ఇచ్చిన నివేదికలో ఎక్కడా పగుళ్ల ప్రస్తావన



లేదని తేల్చి చెప్పారు. ప్రతి ఏటా వర్షాకాలానికి ముందు డ్యామ్‌కు చిన్నపాటి మరమ్మతులు చేపట్టడం సాధారణ ప్రక్రియ అని రాహుల్ బొజ్జా వివరించారు. ప్రస్తుతం జరుగుతున్నవి కూడా అలాంటి సాధారణ మరమ్మతులే తప్ప, డ్యామ్‌కు ఎటువంటి ప్రమాదం వాటిల్లలేదని ఆయన పేర్కొన్నారు.

# నిన్న జూరాల.. నేడు మంజీర

మొదటిపేజీ తరువాయి..

చోటు చేసుకోవడం అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు. సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పర్యవేక్షణలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం వల్లే వరుసగా నిన్న జూరాల ప్రాజెక్టుకు, నేడు మంజీరా బ్యారేజీకి డేంజర్ బెల్స్ మోగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం గత మార్చి 22న బ్యారేజీని సందర్శించి సమర్పించిన నివేదికను ప్రభుత్వం నిర్లక్ష్యంగా పక్కనపెట్టడం క్షమించరాని నేరం. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా చరిత్రలో లేనంత వరద రావడంతో రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, ఇప్పుడు మంజీరాపై కూడా వరద ఒత్తిడి పెరిగి దిగువ భాగంలో పిల్లర్లకు పగుళ్లు రావడం, ఆప్రాన్ కొట్టుకుపోవడం, స్పిల్ వేలోని భాగాలు కూడా దెబ్బతిన్నట్టు ఎస్డీఎస్ఏ నివేదిక గుర్తించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం మరో దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటిదాకా ఎన్డీఎస్ఏ నివేదిక చెప్పినా మేడిగడ్డ బ్యారేజీని రిపేర్ చేయక పోవడం, నేడు ఎస్డీఎస్ఓ నివేదిక అందినప్పటికీ మంజీరా బ్యారేజీ మరమ్మత్తులు చేపట్టకపోవడం.. ఈ కాంగ్రెస్ సర్కారు అలసత్వానికే కాదు.. దుర్మార్గపు వైఖరికి ప్రత్యక్ష నిదర్శనం అని నిప్పులు చెరిగారు కేటీఆర్. రానున్న రోజుల్లో పైనుంచి మంజీరాలో వరద ఉధృతి పెరిగితే మరింత కోతకు గురై చివరికి డ్యామ్‌ను కూడా ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి తలెత్తవచ్చని నిపుణులు అంచనా వేస్తున్న క్రమంలో ఇకనైనా ఈ చిల్లర రాజకీయాలు మాని అటు మేడిగడ్డ బ్యారేజీని, ఇటు మంజీరా బ్యారేజీని వెంటనే రిపేర్ చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ సర్కారుపై ఉందని కేటీఆర్ అన్నారు. బ్యారేజీల సామర్థ్యానికి మించిన వరద వచ్చిన సందర్భాల్లో ఆ ఒత్తిడిని తట్టుకోలేకే పిల్లర్లకు పగుళ్లు వచ్చినట్టు ఎస్డీఎస్ఓ గుర్తించింది. సరిగ్గా మేడిగడ్డ వద్ద కూడా ఊహించని వరద పోటెత్తడం వల్ల అక్కడ కూడా ఇదే తరహాలో పగుళ్లు ఏర్పడ్డాయి. కానీ దీన్ని అసెంబ్లీ ఎన్నికల వేళ భూతద్దంలో చూపించి అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్‌పై బురదజల్లాయి. మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పియర్స్‌కు వచ్చిన పగుళ్లపై నానాయాగీ చేసిన కాంగ్రెస్-బీజేపీ నేతలు మంజీరా బ్యారేజీ పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు, బ్యారేజీల్లో స్వల్ప రిపేర్లు వస్తే, అప్పటికప్పుడు వాటిని మరమ్మత్తు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారే తప్ప కాళేశ్వరంపై కక్షగట్టినట్టు ఏ ప్రభుత్వాలు గతంలో వ్యవహరించలేదు. పరిపాలన చేతకాక కేవలం రాజకీయ కక్షసాధింపులతో కాలం వెల్లదీస్తున్న ఈ ముఖ్యమంత్రి మంజీరా, మేడిగడ్డ వంటి తాగు సాగునీటి బ్యారేజీలను రిపేర్లు చేయకుండా వదిలేస్తే, సీఎం రేవంత్‌ను, కాంగ్రెస్ సర్కారును చరిత్ర ఎప్పటికీ క్షమించదు అని కేటీఆర్ హెచ్చరించారు. చివరకు జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు భోజనం పెట్టుకుండా వారిని కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. 'అన్నపు రాశులు ఒకచోట, ఆకలి మంటలు ఒకచోట .. హంస తూలికలు ఒకచోట, అలసిన దేహాలు ఒకచోట' అని కవి కాళోజీ నారాయణరావు చెప్పినట్లు తెలంగాణలో పరిస్థితి నెలకొని ఉందన్నారు. అందాల పోటీల్లో విందులకు ప్లేటు భోజనం రూ.లక్ష, వేములవాడలో కాంగ్రెస్ సభకు ఆలయ ఆదాయంతో ప్లేటు భోజనం రూ.36 వేలు, ఒక్కో పట్టుపంచెకు రూ.10 వేలు ఖర్చు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పాఠశాలలు, గురుకులాలు, విశ్వవిద్యాలయా ల్లో విద్యార్థులకు కనీసం పట్టెడన్నం కూడా పెట్టడం లేదు అని కేటీఆర్ మండిపడ్డారు.

# ఏనుగుల బీభత్సం

### జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి
### స్వల్ప తొపులాట.. ఒకరికి గాయాలు

న్యూఢిల్లీ,జూన్27(సాక్ష్యం): దేశ వ్యాప్తంగా జగన్నాథుడి రథయాత్రకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గుజరాత్ లోని అహ్మదాబాద్‌లో 148వ జగన్నాథ రథయాత్ర వేడుకలు మొదలయ్యాయి. కానీ జగన్నాథుడి రథయాత్రలో అపశృతి చోటుచేసుకుంది. డ్రమ్స్, వాయిద్యాల శబ్దానికి భయపడి ఓ ఏనుగు అటూ ఇటూ పరుగులు పెట్టడంతో చుట్టుపక్కల ఉన్న భక్తులు భయాందోళనకు గురయ్యారు. ప్రాణ భయంతో భక్తులు పరుగులు తీయగా తొక్కిసలాటకు దారి తీసింది. అయితే, చివరకు మావటి ఆ బయపడిన ఏనుగును అదుపులోకి తేవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. అహ్మదాబాద్‌లో జరుగుతున్న జగన్నాథుడి యాత్రలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సమయంలో పెద్ద శబ్ధాలకు మూడు ఏనుగులు అదుపు తప్పాయి. అందులో ఓ ఏనుగు భక్తుల మీదకు దూసుకురావడంతో భయాందోళనతో అక్కడ ఉన్న ప్రజలు పరుగులు తీశారు. ఏనుగులను చూసిన వెంటనే ప్రజలు అప్రమత్తమై వాటికి దారి ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఆలయం ప్రాంగణంలో జరిగిన తొక్కిసలాటలో కొందరు భక్తులు గాయపడ్డారని సమాచారం. అహ్మదాబాద్ రథయాత్ర మార్గంలో ఖాడియా ప్రాంతం ఉంది. ఏనుగులు అదుపు తప్పిన సోషల్ మీడియాలో వీడియో వైరల్ అయింది.



డీజే శబ్దానికి ఒక ఏనుగు భయపడి పరిగెత్తడం ప్రారంభించింది. ఆ ఏనుగును చూసి మిగిలిన రెండు ఏనుగులు పరుగులు తీశాయి. యాత్రలో మరికొన్ని ఏనుగులు ఉన్నాయని, అవి సక్రమంగానే ఉన్నాయని సమాచారం. మొత్తం ఏనుగుల్లో మూడు ఏనుగులు ఖాడియా వీధుల్లో పరిగెత్తడంతో భక్తుల మధ్య తొక్కిసలాటకు దారితీసిందని తెలిపారు. ఖాడియా వీధుల్లో ఏనుగులు అదుపుతప్పడం, దాంతో భక్తుల మధ్య తొక్కిసలాట జరిగిన ఘటనలో ముగ్గురు నుంచి నలుగురు భక్తులు గాయపడినట్లు సమాచారం. వారిలో ఒకరు మీడియా ప్రతినిధి ఉండగా, మిగతా వారు భక్తులు. అదృష్టవశాత్తూ ఎవరికీ తీవ్ర గాయాలు కాలేదని... ఏనుగులు భక్తుల దగ్గరకు వచ్చేలోపు వారిని రక్షించారు. జగన్నాథ యాత్రలో ముందుగా గజరాజులు నడుస్తాయి. వారితో పాటు మావటి, అటవీ శాఖ అధికారులు ఉంటారు. అయితే భారీ శబ్దాలతో ఏనుగులు అదుపు తప్పి అటూ ఇటూ పరుగులు తీశాయి. వెంటనే అటవీ శాఖ అధికారులు, మావటి అప్రమత్తమయ్యారు. బృందం వద్ద ట్రాంక్విలైజర్‌తో పాటు ఇతర కంట్రోల్ చేసే పరికరాలు ఉన్నాయి. వారు వెంటనే ఏనుగులను అదుపులోకి తేవడంతో దాదాపు 15 నిమిషాల పాటు రథయాత్ర తిరిగి ప్రారంభమైంది. గాయపడిన వారిని 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఉదయం 6 గంటలకే హారతి కార్యక్రమంతో రథయాత్రకు సంబంధించిన పూజలు మొదలవుతాయి. మధ్యాహ్నం 2.30 నుంచి 3.30 వరకు "చెహరా పహారా" ఆచారం పాటిస్తారు. రథయాత్రలో ముఖ్యమైన ఆచారం ఇది. చెహరా పహారా అంటే స్థానిక భాషలో ఊడ్చటం అని అర్థం. జగన్నాథుడితో పాటు, బలభద్రస్వామి, సుభద్ర రథాల ముందు పూరీ రాజు బంగారుచీపురుతో శుభ్రం చేస్తాడు. ఈ ప్రక్రియ పూర్తైన తర్వాత రథయాత్ర ప్రారంభమవుతుంది. భక్తులు ఉత్సాహంగా రథయాత్రలో పాల్గొంటారు.

## పెద్దపల్లి ఆర్‌వోబీ వద్ద విరిగిన క్లస్టర్

మొదటిపేజీ తరువాయి..

పరిమితం చేశారు. పెద్దపల్లి రైల్వే స్టేషన్‌కు సమీపంలోని కూనారం వెళ్లే దారిలో ఆర్‌వోబీ నిర్మాణాన్ని చేపట్టారు. రైళ్ల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా కొత్త టెక్నాలజీతో ఐరన్ చేసిన ఆర్చీ నమూనా గల వాటిని పిల్లర్ల మీదకు యంత్రాల సహాయంతో తీసుకువచ్చి అమరుస్తున్నారు. అందులో భాగంగా రెండో



లైన్‌లో రైల్వే ట్రాక్ మీదుగా ఐరన్ గడ్డర్లను అమర్చి దాని మీదుగా వంతెన శుక్రవారం ఉదయం ఐదు గంటల నుంచి అమర్చే పనిని ప్రారంభించారు. ఒక క్లస్టర్‌లో గడ్డర్ లోడ్‌కు సగానికి పైగా విరగడాన్ని గమనించిన ఇంజనీరింగ్ అధికారులు వెంటనే లైన్ గుండా రైళ్ల రాకపోకలను నిలిపివేయాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆ వెంటనే మరమ్మతు పనులను చేపట్టారు. ఉదయం ఆరు గంటల నుంచి ఎక్కడికక్కడే రైళ్లను నిలిపివేశారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్ స్టేషన్‌లో భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌తోపాటు పలు రైళ్లు, గూడ్స్ రైళ్లు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణీకులు మరమ్మతులు అయ్యేందుకు సమయం పడుతుందని తెలుసుకుని బస్సుల్లో వెళ్లేందుకు చాలా ఇబ్బందులు పడ్డారు. దాదాపు ఆరు గంటల పాటు రైళ్ల రాకపోకలు నిలిచి పోయాయి. ఉదయం 11:50 గంటలకు మరమ్మతు పనులు పూర్తి కావడంతో రైళ్ల రాకపోకలను రైల్వే అధికారులు పునరుద్ధరించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించండి

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చారు కవిత. ఏళ్లతరబడి సమాజ నిర్మాణంలో నాగరికత వికాసంలో బహుజనుల పాత్ర అత్యంత కీలకమైనదని, అదే సమయంలో స్థానిక సంస్థల్లో ఆ వర్గాల ప్రాతినిధ్యం వారి జనాభా ప్రాతిపదికన లేకపోవడం ఆందోళన కలిగించే అంశమని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. సమాన అవకాశాల కోసం ఓబీసీలు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలంగాణలో సుదీర్ఘకాలంగా ఉద్యమిస్తున్నారని, అందులో తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ న్యాయమైనదని తెలంగాణ జాగృతి బలంగా విశ్వసిస్తోందన్నారు, రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం జరిగిందని కేంద్రమంత్రికి వివరించారు కవిత.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసన సభ, శాసన మండలిలో రెండు వేర్వేరు బిల్లులు ప్రవేశ పెట్టి ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదానికి పంపించిందని గుర్తు చేశారు. బీసి రిజర్వేషన్ బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి పంపించి చాలా కాలం గడుస్తున్నప్పటికీ ఇంకా ఆమోదముద్ర పడని విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన కవిత, తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలపడానికి చొరువ తీసుకోవాలని కేంద్రమంత్రి రాందాస్ అథవాలేను కోరారు.ఇప్పటికే జూన్ 17వ తేదిన రైల్ రోకోకు పిలుపునిచ్చిన కవిత, తాజాగా కేంద్రమంత్రి చొరవతో ఢిల్లీలో సైతం బీసీ బిల్లుపై చర్చకు తెరలేపనుంది.

## ఇందిరమ్మ ఇళ్ల విషయంలో దళితులకు అన్యాయం

హైదరాబాద్,జూన్27(సాక్ష్యం): ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో దళితుల పట్ల చూపిస్తున్న వివక్ష ఆర్ఎస్పీ మండిపడ్డారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా, వేణు దంపతులకు ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్‌ను ఆపేసిన ఘటనపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు. అంటే మీ ఏఐ లాంగ్వేజ్ మోడల్‌లో వాట్సాప్‌లో బీఆర్ఎస్ స్టాటస్ పెట్టుకుంటే, ఎస్సీలైతే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనవసరం లేదని షరతులు విధించి ప్రోగ్రాం తయారు చేసింద్రన్న మాట! మరీ ఇంత చిల్లర పాలనా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీతోపాటు కేసీఆర్ ఫొటో వాట్సాప్ స్టేటస్ పెట్టినందుకు బుధవారం మంత్రి వివేక్ నిర్వహించే కార్యక్రమంలో తనకు ఇవ్వాల్సిన ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్‌ను ఆపేసినట్టు మంచిర్యాల జిల్లా భీమారం మండలం పోలంపల్లికి చెందిన నక్క సనా ? వేణు దంపతులు ఆవేదన వ్యక్తంచేశారు.

**ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్**
(గతంలో ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌గా పిలిచేవారు)
**రిజిస్టర్డ్ ఆఫీసు:** ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్, బృందావన్ బిల్డింగ్, ప్లాట్ నం. 177, కలీనా, సి.ఎస్.టి రోడ్డు, మెర్సిడెస్ షోరూమ్ దగ్గర, సాంతాక్రూజ్ (ఈస్ట్), ముంబయి – 400 098.
**సిఐఎన్ నం:** L67120MH2008PLC181833
**బ్రాంచ్ ఆఫీస్:** హైదరాబాద్

L&T Finance

**స్వాధీన నోటీసు**
**[నిబంధన-8 (1)]**

దీనిలో ఈ కింద సంతకం చేసిన వ్యక్తి ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారిగా ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 అమలు కింద, మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ (అమలు) నిబంధనలు, 2002తో కలిపి చదవవలసిన (నిబంధన 3)తో పాటు సదరు చట్టంలోని సెక్షన్ 13 (2) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, ఈ కింద జతచేసిన డిమాండు నోటీసులో పేర్కొన్న సొమ్మును డిమాండ్ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజుల లోపు, సదరు నోటీసు తేదీ నుంచి వాస్తవంగా తిరిగి చెల్లించే తేదీ వరకు అయ్యే తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతో పాటు తిరిగిచెల్లించవలసిందిగా రుణగ్రహీతను/సహ-రుణగ్రహీతలను మరియు గ్యారంటార్లను కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేశారు. ఈ మొత్తాన్ని తిరిగిచెల్లించడంలో రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు గ్యారంటార్లు విఫలమైనందున, సదరు నిబంధనల్లోని నిబంధన 8తో కలిపి చదవవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ ఈ నోటీసులో ఈ కింద పేర్కొన్న ఆస్తిని ఈ కింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు గ్యారంటార్లకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ ఈ ప్రకటన జారీచేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేసుకునేందుకు, లభిస్తున్న సమయానికి సంబంధించి, సర్ఫేయిసి చట్టంలోని సెక్షన్ 13 ఉప-సెక్షన్ (8)లోని నిబంధనలను చదవవలసిందిగా రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ గ్యారంటార్లను కోరుతున్నాము.

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు మరియు గ్యారంటార్ల పేరు | తనఖాపెట్టిన ఆస్తుల వర్ణన | డిమాండు నోటీసు: తేదీ | డిమాండు నోటీసు: చెల్లించవలసిన మొత్తం (₹) | స్వాధీనం చేసుకున్న తేదీ మరియు రకం |
|---|---|---|---|---|---|
| H04653201022115522, H04653201022115522G | 1. శ్రీ కర్రోతు జగదీశ్వర రావు<br>2. శ్రీమతి సుస్మిత కర్రోతు | **షెడ్యూలు-1** సంపూర్ణ ఆస్తి ఇంటి నం. 5-118 (పిటిఐఎన్ నం. 1119916639), ప్లాట్ నం. 118, నేల అంతస్తు, 1250 చ.అ., మొదటి పై అంతస్తు 1250 చ.అ., రెండవ అంతస్తు 800చ.అ., 267 చ.గ. విస్తీర్ణం ఉన్న ప్లాట్, ఇది సర్వే నం. 58/1, లైను నం. 4, రోడ్డు నం. 1, ఆదర్శనగర్ కాలని, శేరిలింగంపల్లి వద్ద ఉన్నది, ఇది రంగారెడ్డి జిల్లా,ఎస్.ఆర్.ఓ.శేరిలింగంపల్లి , రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద రిజిస్టరు చేయబడిన అమ్మకపు డీడ్ దస్తావేజు నం. 7823/2022, తేదీ 26-08-2023 ద్వారా కొనుగోలు చేయబడినది మరియు దీని సరిహద్దులు-<br>సరిహద్దులు: తూర్పు – 30 అడుగుల వెడల్పున్న రోడ్డు; పశ్చిమం – ప్లాటు నం. 98; ఉత్తరం – ప్లాటు నం. 119; దక్షిణం – ఇంటి నం. 5-117 | 07.03.2025 | రూ. 1,82,70,665.97/ 04-03-2025 తేదీ నాటిది | 26.06.2025 నాడు లాంఛనంగా స్వాధీనం చేసుకోబడినది |

ఈ స్థిరాస్తితో ఎలాంటి లావాదేవీలు జరపవద్దని మరియు ఎవరైనా లావాదేవీలు జరిపితే, డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని డిమాండ్ నోటీసు తేదీ నుంచి డబ్బు చెల్లించేంత వరకు వడ్డీ మరియు ఇతర చార్జీలను ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ చార్జ్ చేస్తుందని రుణగ్రహీతను/సహ-రుణగ్రహీతలను మరియు గ్యారంటార్లను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

**తేదీ:** 28.06.2025
**స్థలం:** హైదరాబాద్

సంతకంచేసినవారు
**అధీకృత అధికారి**
ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD

**దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్**
డి-17/109, కమలానగర్ మెయిన్ రోడ్, పి & టి కాలనీ, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500060. ఫోన్: 040-24045156.

**అనుబంధము-4-ఎ (రూల్ 8(6)లోని నిబంధనలు చూడుము)**
**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)లోని నిబంధనలతో చదువబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని ఇండియన్ బ్యాంక్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారి అధీకృత అధికారి ద్వారా భౌతికముగా/నిర్మాణాత్మకముగా (లాంఛనముగా) (ఏది వర్తిస్తుందో అది) స్వాధీనము చేసుకొని వారి నుండి ఇండియన్ బ్యాంక్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్, సెక్యూర్డ్ క్రెడిటార్ నుండి మెస్సర్స్ శ్రీ సాయి కన్‌స్ట్రక్షన్ (ఖాతా నెం. 7661826648) వారికి చెందవలసిన రుణ బకాయి మొత్తము తేది: 23.06.2025 నాటికి రూ. 65,99,999/- (రూపాయలు అరవై ఐదు లక్షల తొంభై తొమ్మిది వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది మాత్రమే)లను వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో", "ఏది ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన తేది: 12.08.2025న ఉ. 10.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు అమ్ముటకు నిర్ణయించినారు.

| | |
|---|---|
| 1. మెస్సర్స్ శ్రీ సాయి కన్‌స్ట్రక్షన్స్, ప్రొప్రైటర్: తబటీ హరి బాబు తండ్రి తబటీ వెంకటేశ్వర్ (రుణగ్రహీత/ప్రొప్రైటర్/తనఖాదారు) | 2. శ్రీమతి తబటీ పద్మ భర్త తబటీ హరి బాబు (హామీదారు) |
| నెం. 1వ అంతస్తు, ఇం.నెం. 5-12-6/202, ప్లాట్ నెం. 202, లక్ష్మీనగర్, పర్వతాపూర్ నగర్, మేడిపల్లి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ-500039, ఫోన్: 6281646593. | నెం. 1వ అంతస్తు, ఇం.నెం. 5-12-6/202, ప్లాట్ నెం. 202, లక్ష్మీనగర్, పర్వతాపూర్ కాలనీ, మేడిపల్లి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ- 500039, ఫోన్: 9666813405. |
| నెం. ఇం.నెం. 13-3-506/320/64, సంజయ్ నగర్, జియాగూడ, ఆసిఫాబాద్, హైదరాబాద్-500006, ఫోన్: 9182639837. | నెం. ఇం.నెం. 13-3-506/320/64, సంజయ్ నగర్, జియాగూడ, ఆసిఫాబాద్, హైదరాబాద్-500006, ఫోన్: 9666813405. |
| నెం. ఇంటి నెం. 18-78/1/8, మారుతీనగర్, పీర్జాదిగూడ గ్రా॥ మరియు మున్సిపల్ కార్పొరేషన్, మేడిపల్లి మం॥, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500039. | నెం. చిలకపాడు, శాంతనూతలపాడు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-పిన్: 523225 & నెం. ఇం.నెం. 18-78/1/8, మారుతీనగర్, పీర్జాదిగూడ గ్రా॥ మరియు మున్సిపల్ కార్పొరేషన్, మేడిపల్లి మం॥, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500039. |

**ఇ-వేలం పద్ధతి ద్వారా అమ్మకమునకు ఉద్దేశించిన ఆస్తి యొక్క పూర్తి వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.**

| | |
|---|---|
| **ఆస్తి యొక్క వివరణాత్మక వివరణ** | మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, పీర్జాదిగూడ గ్రా॥ మరియు మున్సిపల్ కార్పొరేషన్, మారుతీ నగర్ వద్ద సర్వే నెంలు. 128/భాగము & 149/భాగము లలో 180 చ॥గ॥లు లేదా 150.48 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 87 భాగములో 1475 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ & 1475 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన మొదటి అంతస్తు గల నివాస ఇం.నెం. 18-78/1/8 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెంలు. 85 & 89, తూర్పు: ప్లాట్ నెం. 87 భాగము, పడమర: ప్లాట్ నెం. 86. |
| **ఆస్తి రుణభారాలు** | ఏమీలేవు |
| **రిజర్వు ధర** | రూ. 119.45 లక్షలు |
| **బయానా మొత్తం** | రూ. 11.95 లక్షలు |
| **బిడ్డు పెంపుదల మొత్తం:** | రూ. 25,000/- |
| **వేలం తేది & సమయం** | 12.08.2025 ఉ. 10.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు |
| **ఆస్తి ఐడి నెం.** | IDIB7661826648 |

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సేవా ప్రదాత పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్' వారి వెబ్‌సైట్ (https://www.baanknet.com) ని సందర్శించాలని సూచించడమైనది. ఇతర ఏదైనా సాంకేతిక సహాయం కోసం దయచేసి 8291220220 కి కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్టేటస్ మరియు బయానా స్టేటస్ ల కోసం దయచేసి support.baanknet@psballiance.com కి ఈమెయిల్ చేయండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఫోటోగ్రాఫ్స్, వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://www.baanknet.com ని సందర్శించండి మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టతల కోసం, దయచేసి PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్, కాంటాక్ట్ నెం. 8291220220 ని సంప్రదించండి. https://www.baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తిని శోధించేటప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నంబర్‌ను ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 27.06.2025
అధీకృత అధికారి

## అవినీతి లేకుండా ప్రభుత్వ పథకాలు అమలు చేస్తాం: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**గుత్తేదారుల పనుల్లో నాణ్యత లోపిస్తే నా దృష్టికి తేండి**

**18 నెలల కాలంలో కోదాడ నియోజకవర్గానికి సుమారు రెండు వేల కోట్లు నిధులు మంజూరు చేయించా..**

**ప్రభుత్వానికి ప్రజలకు వారధులు విలేకరులే**

**నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తేండి..క్షణాల్లో పరిష్కరిస్తా**

కోదాడ జూన్ (సాక్ష్యం): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల్లో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా కోదాడ నియోజకవర్గంలో అమలు చేస్తామని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.



గుత్తేదారుల పనుల్లో నాణ్యత లోపిస్తే సహించనున్నారు. 18 నెలల కాలంలో కోదాడ నియోజకవర్గానికి సుమారు రూ. 2000 కోట్ల రూపాయలు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరు చేయించానన్నారు. గ్రామీణ అభివృద్ధి రోడ్లు వ్యవసాయం నీటిపారుదల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం రైతు సంక్షేమానికి పెద్దపీట వేశామన్నారు నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధులు విలేకరులే అని కితాబిచ్చారు. విలేకరుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు తమకు ఏళ్ల తరబడి ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీలు ఇచ్చారే తప్ప అమలు చేయలేదని ఎమ్మెల్యే దృష్టికి తేగా తప్పకుండా విలేకరులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయిస్తానన్నారు సంక్షేమ పథకాల్లో అర్హులైన విలేకరులకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో కోదాడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా నిలుపుతామన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

చౌటుప్పల్ జూన్ 27 (సాక్ష్యం) చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో అనారోగ్యం తో భాధపడుతున్న గంజి శివ జ్యోతి వైద్య ఖర్చుల నిమిత్తం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారం తో మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కు రూ.51 వేలను ను శుక్రవారం లక్కారం కాంగ్రెస్ పార్టీ క్యాపు కార్యాలయం లో మునుగోడు కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త,ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు బోయ



దేవందర్,మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్ ల చేతుల మీదుగా లబ్ది దారుని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, కొయ్యలగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం , కొయ్యలగూడెం కాంగ్రెస్ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్ , ఎర్రగుంట నరసింహా , ఏల మురళి , పొట్ట బత్తిని పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ (27): నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఆదేశాల మేరకు శుక్రవారం టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఏసీపీ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో టాస్క్



ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య, ఎస్సై గోవింద్ తమ సిబ్బందితో విశ్వాసనీయ సమాచారం మేరకు దాడులు చేపట్టగా నిజామాబాదు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనగర్ గ్రామ శివారులో గల కోల్డ్ స్టోరేజ్ దగ్గర దారు కుమార్ అనే వ్యక్తి గంజాయి అమ్ముతుండగా కాపు కాసి అతనిని పట్టుకొని తనిఖీ చేయగా అతని ప్యాంటు జేబులో ఐదు గంజాయి పాకెట్లు లభ్యమయ్యాయి. దొరికినవి వ్యక్తిని వాకాపు చేస్తూ అతను నివసించే గదిలో తనిఖీ చేయగా ఒక బ్యాగులో 5.25 కిలోల ఎండు గంజాయిని లభించగా దానినిస్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం ఎండు గంజాయిని, నిందితుడిని, ఒక సెల్ ఫోను ని నిజామాబాదు రూరల్ ఎస్ హెచ్ ఓ కు అప్పగించారు.

## సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

**ఎగ్జిబిషన్ ప్రదర్శనతో దోమల రకాలపై విద్యార్థులకు అవగాహన**

**శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాప్రా సర్కిల్ డిసి జగన్**

కుషాయిగూడ జోన్ 26(సాక్ష్యం): సీజనల్ వ్యాధులపై కుషాయిగూడ





ప్రాంగణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సీజనల్ వ్యాధుల సదస్సు శుక్రవారం ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాప్రా సర్కిల్ డిసి జగన్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాపిస్తున్న సీజనల్ వ్యాధులు డెంగ్యూ,మలేరియా,పై విద్యార్థులకు పలు సూచనలలో భాగంగా విద్యార్థుల ఉద్దేశించి మీ ఇంటి పరిసరాలలో వర్షాకాలంలో నీటి నిల్వలు ఉ ఒడకుండా చూసుకుంటూ మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు చేపట్టడంతోపాటు వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టిన వారు అవుతారని సూచించారు.ఈ కార్యక్రమానికి శ్రీ సరస్వతి విద్యాపీఠం మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు కాశి విశ్వనాథ్ ప్రధాన అతిథిగా విచ్చేసి ప్రసంగం అనంతరం కార్యక్రమానికి హాజరైన అధికారులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి పుస్తకాలను అందజేయడం జరిగింది.కాప్రా సర్కిల్ సానిటేషన్ ఎస్ఎస్ సుదర్శన్ విద్యార్థులకు



సనిటేషన్ పై అర్థమయ్యే విధంగా పాటతో విద్యార్థులను అలరించారు. కార్యక్రమంలో ఎగ్జిబిషన్లో ఏర్పాటుచేసిన దోమల నిలువల ఆవాసాలైన వస్తువుల తోపాటు సేకరించిన దోమల పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ ఎంటమాలజి ఏఈ డి.రమేష్,శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాటశాల ప్రధానాచార్యలు రాధిక, ఎంటమాలజీ సూపర్ వైజార్ నరేందర్ రెడ్డి,శానిటేషన్ సూపర్ వైజార్ లక్ష్మి,పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు, ఉపాధ్యాయులు,ఎంటమాలజి ఇన్ సెట్ కలెక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ తెలంగాణ రాష్ట్ర మహిళ యువజన రాష్ట్ర అధ్యక్షురాలిగా బొమ్మ ప్రవళిక నియామకం

**రాష్ట్ర చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందజేత..**

**గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపన కోసం కృషి చేస్తా.. బొమ్మ ప్రవల్లిక...**

హైదరాబాద్,జూన్ 27(సాక్ష్యం): గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ తెలంగాణ యువజన విభాగం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా బొమ్మ ప్రవల్లిక ను శుక్రవారం నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి,యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కలసాని సంజయ్ రెడ్డి లు హైదరాబాద్ నాంపల్లి గాంధీభవన్ లోనీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బొమ్మ ప్రవల్లికను తెలంగాణ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ కి ప్రపంచవ్యాప్తంగా 50 లక్షలకు పైగా అభిమాన గణం ఉన్నారని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. భారతదేశ స్వాతంత్రం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని,గాంధీజీ దేశానికి చేసిన సేవలను ప్రపంచ,దేశ రాష్ట్రవ్యాప్తంగా చాటి చెప్పడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.గాంధీజీ అలనాడు మహిళలకు పెద్దపీట వేశారని మహిళలకు 40 శాతానికి పైగా అవకాశం కల్పించిన ఘనత జాతిపిత గాంధీజీ దే అని గున్న రాజేందర్ రెడ్డి గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులుగా నూతనంగా



ఎన్నికైన బొమ్మ ప్రవల్లిక మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో గాంధీ ప్రతిష్టన్ జ్ఞాన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, విశిష్టతను రాష్ట్రవ్యాప్తంగా విస్తృతపరిచి,గాంధీజీ చేసిన త్యాగాలను ప్రజలందరికీ విస్తృత పరుచుతానని పేర్కొన్నారు.గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తోని పల్లెలు పట్టణాలు అభివృద్ధి చెందుతాయి అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ప్రజలను చైతన్యపరిచి గాంధేయవాదాన్ని తీసుకెళ్లి గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని సాధించే దిశగా ముందుకు వెళ్తానని ప్రవల్లిక పేర్కొన్నారు. నా నియామకానికి సహకరించిన పెద్దలు గున్న రాజేందర్ రెడ్డి, ప్రాణాల ప్రభాకర్ రెడ్డి,కలసాని సంజయ్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గాంధీ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ,స్టేట్ కో-ఆర్డినేటర్,ప్రభాకర్ గాంధారి, రాష్ట్ర అధికార ప్రతినిధి, రవితేజ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్ష కార్యవర్గ సభ్యులుగా లక్కాకుల వేణుగోపాల్,శశాంక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలకు స్థానిక ఎన్నికలలో అభ్యర్థులు గా అవకాశం కల్పించాలి

చౌటుప్పల్, జూన్ 27 (సాక్ష్యం): కష్టకాలం లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అహర్నిశలు కృషి చేరిన కార్యకర్తలకు రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులు గా అవకాశం కల్పించాలని మునుగోడు నియోజక వర్గం కాంగ్రెస్ నాయకులు చలమళ్ళ కృష్ణారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం దామేర గ్రామం లోని చలమళ్ళ కృష్ణా రెడ్డి వ్యక్తి గత క్యాంపు కార్యాలయం లో శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని తెలియజేశారు.... అందరూ భేదాభిప్రాయాలు పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని,ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి లోటుపాటులు లేకుండా అర్హులకు అందేలా కృషి చేయాలని నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు... కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మరియు వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలియజేస్తూ ఎవరు..అధైర్య పడవద్దు... నిరుత్సాహానికి గురికావద్దని.... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని తెలియజేశారు... కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలకు రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులుగా అవకాశం కల్పించి.... కాంగ్రెస్ పార్టీ మరియు కార్యకర్తల అభివృద్ధికి పాటుపడాలని మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక విషయంలో అవకతవకలను గుర్తించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని అలాగే వర్గ బేధాలకు తావులేకుండా చూడాలని గౌ.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి తెలియజేశారు....ఎమ్మెల్యే దృష్టికి రాకుండా...మండల స్థాయిలో కొందరు నాయకులు సంక్షేమ పథకాల అమలులో తలదూరుస్తూ భూ వివాదాలలో జోక్యం చేసుకుంటూ.... అధికారులను ఇబ్బంది పెడుతూ చలామణి అవుతు.. కాంగ్రెస్ పార్టీని బలహీనపరుస్తున్నారు ఇలాంటి విషయాలను ఏమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎప్పుడు ప్రోత్సహించరని కార్యకర్తలు తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశంలో... మండల నాయకులు గూడూరు వెంకటరెడ్డి, రాసమల్ల యాదయ్య, బిట్టు సత్యనారాయణ, చాపల నరసింహ సిలివేరు నరసింహ , చిక్క నరసింహ, మైలారం రాములు, సింగు సంజీవరెడ్డి,చాడ శ్రీను,యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యరాహిత మండలంగా చిట్యాలను తీర్చిదిద్దుతాం

- మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి
- అఖిలపక్షం ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన
- నార్కట్ పల్లి సి ఐ కైగురి నాగరాజు

చిట్యాల, జూన్ 27( సాక్ష్యం న్యూస్): చిట్యాల పట్టణంలో శుక్రవారం నాడు మిషన్ పరివర్తన లో భాగంగా మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడం కోసం నార్కట్పల్లి సిఐ కైగురి నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్ స్టేషన్ లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా ఉండడానికి పుర ప్రముఖులు అభిప్రాయాల సేకరించి యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా ఉ



ఒడడానికి తీసుకోవాల్సిన చర్యలపై పట్టణం ప్రముఖులతో చర్చించి అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా చిట్యాల మండలం మాదకద్రవ్య రహిత మండలంగా తీర్చిదిద్దడానికి యువత చెడు మార్గాలలో వెళ్లకుండా పోలీసులు అనేక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు పట్టుబడిన,





బహిరంగ ప్రవేశాలను మద్యం తాగిన, మైనర్లు వాహనాలు నడిపిన, అర్ధరాత్రి అకారణంగా రోడ్లపై తిరిగిన, గంజాయి తీసుకున్న, స్కూలు కాలేజీలలో మైనర్లను ప్రేమ పేరుతో మభ్యపెట్టి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల తహసిల్దార్ జి కృష్ణ నాయక్, ఎస్సై అమ్రీన్ నసిహ, మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి శేపురి రవీందర్, సిపిఎం జిల్లా నాయకులు జట్టా నగేష్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చిన్న మల్లయ్య, కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు, ఎద్దులపురి కృష్ణ, జనగాం రవీందర్, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పోన్నం లక్ష్మయ్య, బీజేపీ పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్, కూనూరు సంజయ్ దాస్, బెల్లి సత్తయ్య, ఎస్ కే ఇబ్రహీం, అగు అశోక్, మహాలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థల పరిశీలిన చేసిన ఎమ్మెల్యే దొంతి

ఖానాపురం జూన్ 27 (సాక్ష్యం న్యూస్ ) : యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్థల పరిశీలన చేశారు. ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో అధునాతనమైన హంగులతో విశాలవంతమైన వాతావరణంలో 30 ఎకరాలలో 200 కోట్ల రూపాయలతో నిర్మించబోయే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి



నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. నర్సంపేట నియోజకవర్గానికి రూ 200 కోట్ల నిధులతో ఆధునిక న దుంపాయాలతో



కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలును రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు సాధించడంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి ఫలించడం పలువురు హర్షం వ్యక్తంచేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం విద్యారంగ అభివృద్ధిలో ఇది కీలక మైలురాయని, మన నియోజకవర్గ పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశం పొందారన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, ముఖ్యంగా మన నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉందన్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి నర్సంపేట నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియశారు. ఈ పాఠశాల ద్వారా గ్రామీణ విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్యను సులభంగా పొందగలగడం విశేషమన్నారు. ఇది మన నియోజకవర్గ భవిష్యత్ తరాల విద్యాభివృద్ధికి బలమైన పునాది కానుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంళ్లకు ఎలాంటి షరతులు లేకుండా పథకం అమలు చేయాలి

### కట్టుకున్న ప్రతివారికి ఇందిరమ్మ ఇల్లు పథకం డబ్బులు వర్తింప చేయాలి

నారాయణఖేడ్ జూన్ 27( సాక్ష్యం న్యూస్ ):
ఇందిరమ్మ ఇళ్ళకు ఎలాంటి షరతులు లేకుండా ఇంటి నిర్మాణానికి పథకం డబ్బులు వర్తింప చేయాలని కెవిపిఎస్ ఆధ్వర్యంలో కంగ్టి తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ భాస్కర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది
ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గణపతి సతీష్ లు మాట్లాడుతూ ఇంటి స్థలంతో సంబంధం లేకుండా కట్టుకున్నలి ప్రతివారికి ఇందిరమ్మ ఇల్లు పథకం డబ్బులు వర్తింప చేయాలని



అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని 60 గజాల్లో కట్టుకోవాలని ప్రభుత్వం పథకాన్ని తీసుకొచ్చింది దీంతో 60 గజాలు అంటే చాలామంది ఇంత చిన్న స్థలంలో ఇల్లు కట్టుకుంటే సరిపోదని ఇల్లు సాంక్షన్ అయిన కట్టుకునే పరిస్థితి లేదు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ఆలోచించి ఇన్ని గజాలు అనేది కాకుండా ఇంటి స్థలంతో సంబంధం లేకుండా కట్టుకున్న ప్రతి హర్భానికి ప్రతి వారికి ఈ పథకం పేరుతో వచ్చే డబ్బులు ఇచ్చే విధంగా ఈ పథకం అమలు చేస్తే రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి ఇబ్బంది ఉండదని ఆపదలో ఉన్న వారికి ప్రభుత్వం ఇల్లు ఇచ్చి ఆదుకున్నదని ఒక ఆలోచన ఉంటుంది కావున ప్రభుత్వం కట్టుకున్న ప్రతివారికి ఇందిరమ్మ ఇల్లు పథకం ఈ విధంగా వర్తింప చేయాలని ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇంటి స్థలం కు సంబంధం లేకుండా ఈ పథకం అమలు చేసే విధంగా చూడాలని ఆయన అన్నారు.

### నూతనంగా నిర్మించిన యాగశాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు

బోయిన్పల్లి, జూన్ 27 (సాక్ష్యం న్యూస్):
మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ గోపాల్ నగర్ లో వరసిద్ధి వినాయక ఆలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన యాగశాల ను ఈనెల 29 ఆదివారం రోజున జరిగే





ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ గోపాల్ నగర్ వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ సభ్యులు, మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుడు పవర్ సురేష్ కు మంజూరైన 60000 వేల రూపాయలు చెక్కును ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బోయిన్పల్లి క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రావుల అంజయ్య, చిందం శ్రీనివాస్, శివ గౌడ్, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డులకు వులెన్ జాకెట్స్ పంపిణీ చేసిన నిజాంబాద్ సిపి

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ (27):
వర్షాకాలం ప్రారంభమైనందున వర్షంలో తడుస్తూ, చలికాలంలో విధులనిర్వహణకష్టంఅవుతదన్న ముందస్తు జాగ్రత్తలో భాగంగా శుక్రవారంనిజామాబాద్ పోలీస్ కమిషనర్పి.సాయిచైతన్య, ఐపీఎస్. నిజామాబాదులోని 369 మంది హెూంగార్డ్స్ కు వులెన్ జాకెట్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం, చలి కాలం సమీపిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఈ వులెన్ జాకెట్స్ ను సద్వినియోగం చేసుకోవాలని విధినిర్వహణలో కూడా క్యారీ చేసి అవసరనిమిత్తంఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డ్స్ విభాగం ఇన్చార్జ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సతీష్ , వెల్ఫేర్ విభాగం రిజర్వ్ ఇన్స్పెక్టర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ మండలి సభ్యులుగా సీనియర్ జర్నలిస్టు గూడూరు లెనిన్

జనగామ, జూన్ 27 (సాక్ష్యం):
ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే ) అనుబంధ యూనియన్ అయిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ మెంబర్) జాతీయ మండలి సభ్యుడిగా జనగామ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్న సీనియర్



జర్నలిస్టు గూడూరు లెనిన్ ఎన్నికయ్యారు. ఇటీవల జనగామ జిల్లా కేంద్రంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ద్వితీయ మహాసభలో జరిగిన ఎన్నికల్లో గూడూరు లెనిన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రజా సమస్యల పై తనదైన శైలిలో స్పందించే గూడూరు లెనిన్ పాలకుర్తి మండల కేంద్రానికి చెందినవాడు. ఉన్నత విద్యావంతుడు, కవి,రచయిత గా బహుభాషా కోవిదుడిగా పేరున్న లెనిన్ పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా, సేవ్ పాలకుర్తి ఫోరం వ్యవస్థాపక కార్యదర్శిగా, హిందీ భాష వికాస సమితి వ్యవస్థాపకుడిగా, సోమనాథ కళా పీఠం, స్టూడెంట్ ఫర్ సేవ, పలు సేవా, స్వచ్ఛంద సంస్థలలో సభ్యులుగా వ్యవస్థాపక అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. టీడబ్ల్యూజే ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా పదవి చేపట్టడం పట్ల పలువురు జర్నలిస్టులు, మిత్రులు శ్రేయోభిలాషులు లెనిన్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా లెనిన్ మాట్లాడుతూ, తన పై నమ్మకంతో జాతీయ స్థాయి పదవికి



ఎన్నుకున్నందుకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందంలకు కృతజ్ఞతలు తెలిపుతూ.. జర్నలిస్టుల సమస్యల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, జాతీయ మండలి సభ్యుడిగా నాపై భాద్యతలు మరింత పెరిగాయని లెనిన్ అన్నారు. అనంతరం లెనిన్ కు నియామక పత్రం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ టిడబ్ల్యుజేఎఫ్ సంస్థ ఐఎఫ్ డబ్ల్యూజే కు అనుబంధ సంస్థగా పనిచేస్తుందని, టిడబ్ల్యుజేఎఫ్ జాతీయ మండలి సభ్యులుగా ఎన్నికైన సభ్యులు ఐఎఫ్ డబ్ల్యూజే లో సభ్యులుగా కొనసాగుతారని తెలిపారు. అలీన ప్రపంచ దేశాలలో అతిపెద్ద జర్నలిస్ట్ సంస్థ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంస్థ అని ఈ సంస్థ 1950 లో న్యూ ఢిల్లీ లో స్థాపించబడిందని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో మీడియా వ్యక్తుల తొలి ట్రేడ్ యూనియన్ సంస్థ గా పేరుగాంచిందని ఆనంద్ తెలిపారు. ఐఎఫ్ డబ్ల్యూజె లో 30 వేల మందికి పైగా ప్రాథమిక, అసోసియేట్ సభ్యులు ఉన్నారని తెలిపారు. వీరు 35 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఎలక్ట్రానిక్ మీడియా, వార్తా సంస్థలలో 17 భాషలకు చెందిన 1,260 జర్నల్స్ కోసం పనిచేస్తున్నారని, ఇతర ఖండాలలో పనిచేస్తున్న విదేశీ భారతీయులు దాని ప్రాథమిక సభ్యులలో ఉన్నారన్నారు. మీడియా ప్రపంచంలో ఐఎఫ్ డబ్ల్యూజె యొక్క సోదర సంస్థలు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ న్యూస్ పేపర్ ఎంప్లాయీస్ , నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ న్యూస్పేపర్ అండ్ న్యూస్ ఏజెన్సీస్ ఎంప్లాయీస్ ఆర్గనైజేషన్స్ గా పనిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ మండలి సభ్యుడు కుడితాడు బాబురావు, సమితి సభ్యులు గోపాల్, జనగామ జిల్లా అధ్యక్షులు నీల నరేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి చెరిపెల్లి అశోక్ మహర్షి, ఉపాధ్యక్షులు జానకీరామ్, మధు కృష్ణ, సభ్యులు భగీర్తి నరేష్, రంజిత్, నరసింగం తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల పరిరక్షణలో కామ్రేడ్ ఓంకార్ పాత్ర ఎనలేనిది

వరంగల్ జూన్ 27 ( సాక్ష్యం న్యూస్ ):
పౌర హక్కులు రాజ్యాంగ పరిరక్షణ కోసం కామ్రేడ్ ఓంకార్ చేసిన ఉద్యమాలు త్యాగాలు ఎనలేనివని ఆయన స్ఫూర్తితో ప్రమాదంలో ఉన్న భారత రాజ్యాంగాన్ని పౌర హక్కులను రక్షించుకునేందుకు ప్రతి పౌరుడు పూనుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి సిపిఎం జిల్లా నాయకురాలు నలిగంటి రత్నమాల న్యూ డెమోక్రసీ గ్రేటర్ కార్యదర్శి రాచర్ల బాలరాజు లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కనపెల్లి యాదగిరి న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు నున్న అప్పారావు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ ప్రజా సంఘాల నాయకులు సోమ రామమూర్తి కేడల ప్రసాద్ ఫుడ్ అడ్వైజరీ కమిటీ మాజీ సభ్యులు బానోతు సంగులాల్ లు పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల్లో భాగంగా పౌర హక్కుల పరిరక్షణ ఓంకార్ పాత్ర అనే అంశంపై వామపక్ష కమ్యూనిస్టు సామాజిక ప్రజా సంఘాల బాధ్యులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పౌర హక్కుల పరిరక్షణకై అసెంబ్లీ టైగర్ మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ పాత్రను వివరిస్తూ అధ్యక్షత వహించిన పెద్దారపు రమేష్ నోట్ ప్రవేశపెట్టారు. అనంతరం సమావేశానికి హాజరైన వక్తలు ప్రసంగిస్తూ కేంద్రంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఈడి సిబిఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీ నాయకులను అక్రమంగా జైలులో పెట్టుతున్నదని విమర్శించారు. అర్బన్ నక్సలైట్లని టెర్రరిస్టులని రకరకాల పేర్లతో నిర్బంధం ప్రయోగిస్తూ మావోయిస్టుల పేరుతో బూటకపు ఎన్ కౌంటర్లతో అడవిలో మూలవాసులైన ఆదివాసీలను కాల్చి చంపుతున్నారని అటవీ సంపద కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెడుటకు దోచిపెడుటకు అనేక కుట్రలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని మూడవ భాగంలో ఆర్టికల్స్ 14 నుంచి 24 లో పొందుపరచబడిన స్వేచ్ఛ సమానత్వ మత విద్య సాంస్కృతిక రాజ్యాంగ ప్రాథమిక హక్కులను కాలరాస్తూ పౌరులుగా స్వేచ్ఛగా




జీవించలేని స్థితికి నెట్టివేస్తున్నారని 1975 ఎమర్జెన్సీ కంటే భిన్నంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తూ ప్రజాస్వామిక పత్రిక స్వేచ్ఛను సైతం హరించి వేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు కామ్రేడ్ ఓంకార్ పౌర హక్కులు శాంతిభద్ర సమస్యలపై అసెంబ్లీలో సుమారు రెండు గంటలకు పైగా మాట్లాడి ప్రజా పోరాటాల పరిరక్షణకై హక్కులకై గలమెత్తి చట్టసభలకు వన్నె తెచ్చి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని బూటకపు ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా భార్గవ కమిషన్ వేయించి సాక్షులను ప్రవేశపెట్టి పాలకవర్గాల గుట్టు రట్టు చేసిన గొప్ప యోధుడు కామ్రేడ్ ఓంకార్ ని ఆయన పౌర హక్కుల రక్షణ కోసం చేసిన కృషి నేటికీ ఎంతో అనుసరణీయమన్నారు. ఈ క్రమంలో ప్రమాదంలో ఉన్న పౌర హక్కులను కాపాడుకునేందుకు వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తులు ఐక్యంగా ముందుకు సాగాలని ఆ దిశలో ప్రతి పౌరుడు ఉద్యమాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అసంఘటిత కార్మిక సంఘాల నాయకులు నలిగంటి చంద్రమౌళి ప్రజాసంఘాల నాయకులు ఓదెల రాజన్న అనిత ఎండి ఇస్మాయిల్ ఐతం నాగేష్ మైదం సంజీవ్ ఎండి సలీం ఎగ్గని మల్లికార్జున్ మాలి ప్రభాకర్ అప్పన్నపూరి నరసయ్య నలివెల రవి పరిమళ గోవర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పీవీ నర్సింహారావు జయంతి

### స్వగ్రామంలో జయంతి వేడుకలు .. పివి విజ్ఞాన కేంద్రం పనులు అసంపూర్తి..!

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ):
పీవీ స్వగ్రామం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర కాగా, ఆయన తన అమ్మమ్మగారి ఊరైన వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లిలో 1921, జూన్ 28న జన్మించారు. పీవీ తల్లిదండ్రులు సీతారామారావు, రుక్మిణి. వేలేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం మొదలు పెట్టిన ఆయన, హనుమకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెట్రిక్యులేషన్ పూర్తిచేశారు. కళాశాల చదువుకోసం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చేరారు. అక్కడ వందేమాతరం ఆలపించడంతో సహచరులతోపాటు పీవీని విశ్వవిద్యాలయం నుంచి అప్పటి నిజాం ప్రభుత్వం బహిష్కరించింది.
నిజాం ఏలుబడిలోని ఏ ప్రాంతంలోనూ చదివేందుకు వీలు లేదని అప్పటి ప్రభుత్వం నిషేధం విధించింది. దీంతో మహారాష్ట్రలోని నాగపూర్లో ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించారు. బీఎస్సీ, ఎల్ఎల్ బి పూర్తి చేశారు. విద్యార్థి దశ నుంచే నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. కొంతకాలం అజ్ఞాతవాసం ఉండి చాందా క్యాంపులో క్రియాశీలకపాత్ర పోషించారు.
హైదరాబాద్ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు వద్ద జూనియర్ న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. అనంతరం ఊహించని పరిణామాలు చోటుచేసుకోవడంలో కాంగ్రెస్ లో చేరారు. అంచెలంచెలుగా ఎదిగి అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడయ్యారు.

### పీవీ రాసిన తన ఆత్మకథ

పీవీ తన సన్నిహితుడు పాములపర్తి సదాశివరావుతో కలిసి 1944లో కాకతీయ పత్రికను వరంగల్ జిల్లాలో స్థాపించారు. 1946-1955 వరకు వారపత్రికను కొనసాగించారు. ఇందులో గొల్లరామవ్వకథ, నీలిరంగు పట్టుచీర, మంగయ్యజీవితం లాంటి రచనలు అప్పటి సామాజిక జీవనానికి అద్దంపట్టాయి. పీవీ రచించిన ఆర్తగీతికలు కాకతీయ పత్రికలో

**బహుముఖ ప్రజ్ఞాశాలి.. బహుభాషాకోవిదుడు.. దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి.. తెలంగాణ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన మహా మేధావి.. భారత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు జయంతి నేడు. మౌనమునిగా పేరుగాంచిన పీవీ మన దేశానికి ఎనలేని సేవలు అందించారు.ఆయన జయంతి కార్యక్రమాలు గ్రామంలో వారి కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నారు.**



ప్రచురితమయ్యాయి. పీవీ రాసిన తన ఆత్మకథ 'లోపలిమనిషి'లో భారతదేశ చరిత్ర, హైదరాబాద్ సంస్థానంలోని విశిష్టమైన అంశాలు, జరిగిన పరిణామాల గురించి వివరించారు.

### పీవీకి 17భాషల్లో ప్రావీణ్యం

పీవీకి 17 భాషల్లో ప్రావీణ్యం ఉంది. మరాఠీ నవలలను తెలుగులోకి, తెలుగు గ్రంథాలను హిందీలోకి అనువాదం చేశారు. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ రచించిన 'వేయిపడగలు'ను'సహస్రఫణ్' పేరుతో హిందీలోకి అనువాదం చేశారు. హరినారాయణ్ ఆప్టే మరాఠీ ప్రసిద్ధ నవల 'పాన్అక్షత్ కోనెటా'ను పీవీ 'అబలజీవితం' పేరుతో తెలుగులో అనువదించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 1972 ఆగస్టు 15న శాసనసభలో ఆ నిద్రాణ నిశీధిని మానిసి మేల్కొంచినాడు'అని తన సందేశాన్ని కవితాగానం చేశారు. ఆయన ముఖ్యమంత్రి ఉన్న సమయంలో భారత స్వాతంత్ర్య రజతోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా అర్ధరాత్రి జరిగిన శాసనసభలో పీవీ ఉద్వేగభరితంగా గీతాన్ని ఆలపించారు.'ఈ నిద్రాణ నిశీధి మహిత జాగృతి పుం జముగ వెలుగుటే నా తపస్సు, వెలిగించుట నా ప్రతిజ్ఞ..!' అనడంతో అధికార, ప్రతిపక్ష పార్టీల నేతల చప్పట్లతో సభ మార్మోగింది.

### భారత ప్రధానిగా బాధ్యతలు స్వీకరణ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా క్లిష్టసమయాల్లో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ముల్కీ నిబంధనలు చట్టవిరుద్ధమని చెప్పిన సుప్రీంకోర్టు తీర్పును బహిరంగంగా స్వాగతించినందుకు అప్పటి సీమాంధ్రనేతలు ఆయనపై కక్షగట్టారు. భూసంస్కరణల చట్టం అమలుకు ఏకంగా ఆర్డినెన్స్ తేవడం తెలంగాణ-ఆంధ్రానేతలకు కంఠగింపుగా మారింది. ఫలితంగా పీవీ ముఖ్యమంత్రి పదవీచ్యుతుడయ్యారు. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన భారతదేశాన్ని భారత ప్రధానిగా తన శక్తియుక్తులతో గట్టెక్కించారు. మెజారిటీ లేని తన ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు ఎన్నో నిందలు, అవమానాలు భరించారు. 1996లో ప్రధానమంత్రి పదవీకాలం



ముగిశాక పీవీ క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నారు. చివరకు పీవీ 2004లో పరమపదించారు.

### రాజకీయాల్లో పీవీ అపరచాణక్యుడు

రాజకీయాల్లో పీవీకి అపరచాణక్యుడిగా పేరుంది. ఆయన ఏ పదవిని చేపట్టినా అది ప్రజల పక్షంగానే నడిచింది. 1951లో అఖిల భారత కాంగ్రెస్ సభ్యుడిగా మొదలు.. దేశ ప్రధాని వరకు ఆయన ప్రజల మనిషిగానే పనిచేశారు. 1981లో అలీన దేశాల విదేశాంగ మంత్రుల మహాసభకు పీవీ అధ్యక్షత వహించారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో క్రియాశీలక పాత్ర పోషించారు. కవి, రచయిత, అనువాదకుడు, కథకుడు, పాత్రికేయుడిగా ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివి. తనకు వారసత్వంగా వచ్చిన భూమిని పేదలకు పంచిన త్యాగశీలి మన పీవీ.

### నేడు జయంతి వేడుకలు

వంగర లో పీవీ జయంతి వేడుకలను ఘనంగా ఏర్పాట్లు చేశారు. అలాగే పివి విజ్ఞాన కేంద్రం పనులు ముగింపు దశకు వచ్చాయి.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ నా లక్ష్యం

- టూరిజానికే అతిపెద్ద భవిష్యత్
- పర్యాటకంగా ఎపిని అభివృద్ధి చేస్తా
- సీఎం చంద్రబాబు నాయుడు

విజయవాడ,జూన్27(సాక్ష్యం): ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలన్నదే తన లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. విజయవాడలో నిర్వహించిన టూరిజం కాన్‌క్లేవ్ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధి చెందేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఆగస్టు 15లోగా అన్ని సేవలను ఆన్‌లైన్‌లో అందిస్తామని తెలిపారు. ఆధ్యాత్మికవేత్తగా ఉన్న బాబా రామ్‌దేవ్ సమాజానికి సేవ చేస్తున్నారని కొనియాడారు. పర్యాటక శాఖకు సలహాదారుగా ఉండాలని బాబా రామ్‌దేవ్‌ను కోరారువిజయవాడలో గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్న టూరిజం కాంక్లేవ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నో అనారోగ్య సమస్యలకు యోగా పరిష్కారమని, యోగా నిత్య జీవితంలో భాగం కావాలన్నారు. ప్రధాని మోదీ యోగాను దేశంలో ప్రమోట్ చేస్తున్నారు. అంతర్జాతీయ యోగా డే ఇంత గ్రాండ్ గా జరుగుతుందని ఎవరూ ఊహించలేదని.. కానీ 3 లక్షలకు పైగా విశాఖపట్నంలో పాల్గొని గిన్నిస్ రికార్డ్ సృష్టించారన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ లో వెల్నెస్ కి చిరునామా అవుతుంది. అందరికి యోగ అందించాలనే లక్ష్యంగా పని చేస్తున్నాం. రామ్ దేవ్ బాబాను ఏపీకి టూరిజం సలహాదారుగా ఉండాలని కోరుతున్నానని అన్నారు. కమ్యూనిజం.. సోషలిజం.. క్యాపిటలిజం.. అన్ని ఇజాలు పోయాయని.. టూరిజం ఒక్కటే మిగిలిందని నేను ఎప్పుడో చెప్పాను. నేను గతంలో టెక్నాలజిని ప్రమోట్ చేశాను. గతంలో బిల్ గేట్స్ తో సమావేశం తర్వాత హైదరాబాద్ లో సెంటర్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వాట్సాప్ లో 700 కు పైగా సేవలు అందుబాటులో ఉన్నాయి. టూరిజం ఒక్కటే ఉద్యోగాలు ఇవ్వగలదు. ప్రకృతి ఆహారం, యోగతో సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో తిరుపతి, శ్రీశైలం తో పాటు అనేక పుణ్య క్షేత్రాలు ఉన్నాయన్నారు. అలాగే కొనసీమ, రాజమండ్రి గోదావరి, మదనపల్లి హార్స్ లీ హిల్స్ వంటి ప్రదేశాలు ఉన్నాయన్నారు. టూరిజం భవిష్యత్ లో గేమ్ చేంజర్ అన్నారు. టూరిజంలో పెట్టుబడులు జీఎస్టీ మినహాయింపు ఉంటుందన్నారు. మోడల్ టూరిజానికి ఏపీ చిరునామాగా ఉంటుందని, ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్..






స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ప్రస్తుతం ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో కేవలం 20 వేల హోటల్ రూమ్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయని.. భవిష్యత్ లో హోటల్ రూమ్స్ 50 వేలకు పెరగాలన్నారు. ఆంధ్రప్రదేశ్ టూరిజంలో ప్రపంచం లోనే నెంబర్ 1 అవుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఏపీలో నదులు వాటర్ ఫ్రంట్ టూరిజం అభివృద్ధికి ఎంతో ఉపయోగంగా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో యోగా గురువు బాబా రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేను యోగా గురు అయితే..బాబు రాజకీయ గురు

**అభివృద్ధిలో ఆయో విజనరీ నేత**

**సూపర్ కంప్యూటర్ లాంటి మేధస్సు ఆయన సొంతం**

**ఎపిలో టూరిజం అభివృద్ధికి కృషి చేస్తా**

**బాబా రాందేవ్ వెల్లడి**


విజయవాడ,జూన్27(సాక్ష్యం): సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ప్రగతికి, ఆనందానికి, యోగానికి భగవంతుడు పంపిన వరమని బాబా రామ్‌దేవ్ అభివర్ణించారు. తన నుంచి ఏ విధంగా యోగా నేర్చుకుంటారో.. అదే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు నుంచి మన దేశ రాజకీయ నాయకులు రాజకీయాలు నేర్చుకుంటారని ఆయన ఆకాంక్షించారు. అందరికి ఆర్గానిక్, లాంగివిటీ, ఇమ్యూనిటీ ఫుడ్‌ను అన్ని హోటల్స్‌లో అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని బాబా రామ్‌దేవ్ స్పష్టం చేశారు. అలాగే యోగా, ఆయుర్వేదం, నేచురోపతి సర్వీసులు ఉచితంగా అందిస్తామన్నారు. హార్సలీ హిల్స్ నుంచి అరకు, రాజమండ్రి, సూర్యలంక తదితర ప్రాంతాల్లో తాను పర్యటించానని తెలిపారు. ఈ సేవలకు ఆ ప్రదేశాలు సరిపోతాయని వివరించారు. అయితే తాను దేశ విదేశాల్లో పర్యటించానని.. వీటన్నింటి కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత అందంగా ఉందన్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్న టూరిజం కాంక్లేవ్‌లో పతంజలి సంస్థ వ్యవస్థాపకుడు బాబా రాందేవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును విజనరీ నేతగా అభివర్ణించిన ఆయన, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధికి ఆయన పాత్ర ఎనలేనిదని కొనియాడారు. సీఎం చంద్రబాబు కేవలం రాజకీయ నేత కాదు.. ఒక విజనరీ. ఆయనకు అభివృద్ధిపై స్పష్టమైన దృక్కోణం ఉంది. గతంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కనిపించిన అభివృద్ధికి ఆయనే కారణం. ఆయన దృక్పథం వల్లే ఈ రెండు రాష్ట్రాలు ముందడుగు వేశాయి అంటూ బాబా రాందేవ్ ప్రశంసించారు. ఇక రాష్ట్రంలో పతంజలి సంస్థ పెట్టుబడుల గురించి ఆయన మాట్లాడుతూ.. మేము ఆంధ్రప్రదేశ్‌లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టుతున్నాం. ఇది మా లాభాల కోసం కాదు, భారతదేశ అభివృద్ధి కోసం. అందులో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం చేస్తున్నదే. త్వరలో హార్స్లీ హిల్స్ లో ఐకానిక్ వెల్నెస్ సెంటర్ స్థాపిస్తామని.. ఆ కేంద్రం ద్వారా ఆ ప్రాంతం జాతీయ, అంతర్జాతీయ పర్యాటక పటముపై గుర్తింపు పొందేలా చూస్తాం అని అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని గుర్తించిన బాబా రాందేవ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆ రాష్ట్రం భారత పర్యాటక రంగానికి బ్రాండ్ అంబాసడర్‌గా మారే రోజు దూరం లేదని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టూరిజం రంగంలో కొనసాగుతున్న ఉత్సవాలను కూడా ఆయన ప్రశంసించారు. గతంలో తంలో తాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చానని.. కానీ ఈ దృష్టితో ఎప్పుడు చూడలేదని చెప్పారు. ఏపీలో గోదావరి నది, సముద్రం ఉన్నాయని.. అలాగే దిండిలో హౌస్ బోట్ సైతం ఉందని వివరించారు. రిలయన్స్ సంస్థ అధినేత ముఖేష్ అంబానీ తనయుడు అనంత్ వివాహం సైతం ఏపీలో చేయాల్సిందన్నారు. ఏపీలో అన్ని ఉన్నాయని చెప్పారు. ఏపీ వెడ్డింగ్ డెస్టినేషన్ అవుతుందని ఆయన ఆకాంక్షించారు. అందుకోసం ఏర్పాట్లు చేస్తామని స్పష్టం చేశారు. సనాతన ధర్మంలో వివాహం ఎలా చేసుకోవాలో ఇక్కడ ఏర్పాటు చేద్దామని బాబా రామ్‌దేవ్ పేర్కొన్నారు. దీంతో ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ వెండ్డింగ్ డెస్టినేషన్ అవుతుందని ఆకాంక్షించారు. అందుకోసం తాను ఉచితంగా ప్రచారం నిర్వహిస్తానన్నారు. ఇలాంటి కొత్త ఐడియాలు అందరికీ రావాల్సి ఉందని పేర్కొన్నారు. తాను పతాంజలి కోసమే కాదని.. భారతదేశం కోసం సైతం పని చేస్తానని వివరించారు. తన వయస్సు 65 ఏళ్లని బాబా రామ్‌దేవ్ గుర్తు చేశారు. అయితే మానసిక వయస్సు మాత్రం 25గా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బయోలాజికల్ ఏజ్ సైతం తగ్గుతుందన్నారు. మ్యాన్ ఆఫ్ హోప్ అంటే చంద్రబాబు నాయుడు అని అభివర్ణించారు. ఆయనకు సూపర్ కంప్యూటర్ లాంటి తెలివి ఉందని బాబా రామ్‌దేవ్ వివరించారు. హార్సలీ హిల్స్‌ను సైకియాట్రిక్ వెల్‌నెస్ సెంటర్‌గా ప్రపంచపటంలో నిలుపుతానని ఈ సందర్భంగా ప్రకటించారు. ఎపీ టూరిజంకు బ్రాండ్ అంబాసిడర్ కావడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఏపీ ఇంత అందంగా ఉంటుందని చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసునన్నారు. గుజరాత్, మహారాష్ట్రతోపాటు హిందీ మాట్లాడే రాష్ట్రాలకు వెళ్లి... ఆంధ్రప్రదేశ్ గురించి వివరిస్తానని తెలిపారు. ప్రపంచం మొత్తానికి ఏపీ టూరిజంను పరిచయం చేస్తానన్నారు. ఏపీని వెల్‌నెస్‌లో ప్రపంచంలోనే గొప్పగా చేస్తానని హామీ ఇచ్చారు. హర్సిలీ హిల్స్, అరకులో వాతావరణం చాలా బావుంటుందన్నారు. రాష్ట్రంలో అన్ని రకాల వాతావరణాలు ఉన్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు లాంటి వ్యక్తి ఎగ్జిక్యూషన్ విషయంలో మరెవరు లేరన్నారు.




# మాజీ సీఎం వైఎస్ జగన్ కు ఊరట

## జగన్ క్వాష్ పిటిషన్‌పై విచారణ తొందరపాటు చర్యలు వద్దని హైకోర్టు ఆదేశం

అమరావతి,జూన్27(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కు ఊరట లభించింది. గుంటూరు జిల్లా జగన్ పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందటంతో నమోదైన కేసులో జగన్ క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన న్యాయస్థానం ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. ఇక, తదుపరి విచారణ వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. సింగయ్య మృతి కేసులో వైఎస్ జగన్ సహా వైసీపీ నేతలు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ లు మీద ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. జగన్ ఈ కేసులో ఏ2గా ఉన్నారు. జగన్ తో పాటు కారులో ప్రయాణించిన ఎంపీ వైవీ సుబ్బారెడ్డి జగన్ పీఏ, మాజీ మంత్రి పేర్ని నాని, విడదల రజినిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఐదుగురు కూడా క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన న్యాయస్థానం పిటిషనర్లపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని వచ్చే మంగళవారానికి తదుపరి విచారణ వాయిదా వేసింది. ఇక, పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కారు ప్రమాదం జరిగితే కారు డ్రైవర్ కాకుండా ప్రయాణికులకు ఏం సంబంధం అని హైకోర్టు ప్రశ్నించింది. పర్మిషన్ సందర్భంగా కొన్ని కండిషన్స్ పాటించాలని చెప్పినా.. జగన్ పాటించలేదని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. చాలా జాగ్రత్తలు తీసుకున్నా కుంభ మేళాలో ప్రమాదం జరిగింది కదా? అని న్యాయస్థానం పేర్కొంది. ప్రమాదానికి ప్రయాణికులు ఎలా బాధ్యత వహిస్తారనీ న్యాయస్థానం వ్యాఖ్యానించింది. సింగయ్య మృతి కేసులో జగన్ పర్యటనకు ఇచ్చిన పర్మిషన్ నిబంధనలకు ఉల్లంఘించినట్టు కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. విచారణలో పోలీసులు సేకరించిన ఆధారాలు కోర్టుకు అందజేయానికి సమయం కావాలని ప్రభుత్వం కోరింది. సింగయ్య ప్రమాదానికి గురైన సమయంలో అంబులెన్స్ కి, పోలీసులకు సమాచారం ఇవ్వలేదని కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. ఘటన జరిగినపుడు ఒక కారుగా చెప్పిన పోలీసులు తర్వాత ఎస్పీ వచ్చిన తర్వాత జగన్ ప్రయాణిస్తున్న కారు అని చెప్పి సెక్షన్లు మార్చినట్టు కోర్టుకు జగన్ న్యాయవాదులు తెలిపారు. కేవలం రాజకీయ కక్ష సాధింపుతో ఈ కేసు నమోదు చేశారనీ జగన్ న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. జగన్ కు సరైన బందోబస్తు ఇవ్వటం లేదని ఈ అంశంపై దాఖలైన 2 పిటిషన్లు హైకోర్టులో విచారణ దశలో ఉన్నాయని జగన్ న్యాయవాదులు కోర్టుకు చెప్పారు. జగన్ పర్యటనలో 3 కార్లు, 100 మందికి అనుమతి ఇస్తే వందల కార్లు, వేలమందితో పర్యటన జరిపారని ప్రభుత్వం కోర్టు దృష్టికి తెచ్చింది. జగన్ పర్యటనలో ముగ్గురు చనిపోయారని కానీ సింగయ్య మృతిపై మాత్రమే తాము కేసు నమోదు చేశామని కక్ష సాధింపు అయితే ముగ్గురు మృతికి సంబంధించి కేసు నమోదు చేసే వాళ్ళమని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది..



## జగన్ కాన్వాయ్ ఢీకొని సింగయ్య మృతి

**విచారణలో భాగంగా జగన్ వాహనాన్ని తనిఖీ చేసిన అధికారులు**

గుంటూరు,జూన్27(సాక్ష్యం): పల్నాడు జిల్లా రెంటపాళ్లలో వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనలో సింగయ్య అనే వృద్ధుడు మాజీ సీఎం కారు కింద నలిగి మృతి చెందిన కేసులో పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా జగన్ రెడ్డి వాహనాన్ని రవాణా శాఖ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. సింగయ్య మృతిపై ఇప్పటికే నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో జగన్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయంలో ఉంచారు. ఈ క్రమంలో ఏపీ 40 డీహెచ్ 2349 వాహనం ఫిట్ నెస్‌ను రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఎంవీఐ గంగాధర ప్రసాద్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు జరిగాయి. కాగా.. ఇటీవల రెంటపాళ్ల పర్యటనకు జగన్ వచ్చిన సందర్భంగా గుంటూరు ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన ప్రమాదంలో వైసీపీ అధినేత కారు కింద పడి సింగయ్య అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై గుంటూరు నల్లపాటు పీఎస్‌లో కేసు నమోదు అవగా.. ఏ1గా డ్రైవర్ రమణారెడ్డి, ఏ2గా జగన్ మోహన్ రెడ్డి, వైసీపీకి చెందిన సుబ్బారెడ్డి, నాగేశ్వరరెడ్డి, విడుదల రజినీ, పేర్నినాని పేర్లు చేర్చారు. ÷ఖసు నమోదు అనంతరం నల్లపాడు పోలీసులు సింగయ్య మృతికి కారణమైన జగన్ ప్రయాణించిన కారును తాడేపల్లికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ఆ కారును గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉంచారు. ఈరోజు గుంటూరుకు చెందిన రవాణా శాఖ అధికారులు.. జగన్ కారు ఫిట్ నెస్‌ను చెక్ చేశారు. ఆర్టీవోకు చెందిన మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ గంగాధర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఓ టీం గుంటూరు ఎస్పీ కార్యాలయానికి వచ్చి జగన్ వాహనాన్ని తనిఖీ చేశారు. వాహనం ఫిట్‌గా ఉన్నట్లు రవాణా శాఖ అధికారులు నిర్ధారణకు వచ్చారు. యితే జగన్ వాహనం విషయంలో గుంటూరు ఎస్పీ రెండు రకాల ప్రకటనలు చేసిన విషయం తెలిసిందే. తొలుత జగన్ పర్యటన రోజు 0001 సఫారీ వాహనం ఢీకొని సింగయ్య మృతిచెందారని ప్రకటించారు. నాలుగు రోజుల తర్వాత జగన్ కారు కిందే పడి సింగయ్య మృతి చెందిన వీడియో బయటకు రావడంతో గుంటూరు ఎస్పీ మరోసారి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జగన్ వాహనం కింద పడే సింగయ్య మృతి చెందినట్లు చెప్పారు. అలాగే ఈ ప్రమాదానికి సంబంధించి డ్రైవర్ రమణారెడ్డి, జగన్‌తో పాటు ఐదుగురిపై కేసు నమోదు చేశారు. దీనిపై గుంటూరు జిల్లా పోలీసులపై కూడా అనేక విమర్శలు వచ్చిన నేపథ్యంలో.. తదుపరి విచారణలో ఎలాంటి తప్పిదాలు జరుగకుండా చూడాలని గుంటూరు పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు ఏపీ హైకోర్టులో మాజీ సీఎం జగన్‌కు స్వల్ప ఊరట లభించింది. సింగయ్య మృతి ఘటనలో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని హైకోర్ట్‌లో జగన్ క్వాష్ పిటీషన్‌ను దాఖలు చేశారు. దీనిపై ఈరోజు హైకోర్టులో విచారణకు రాగా.. జగన్ తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. అయితే కేసు విచారణను జూలై 1కి (మంగళవారం)కు వాయిదా వేసింది కోర్టు. అప్పటి వరకు ఎటువంటి తొందర పాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

## పర్యాటక అభివృద్ధితో స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన

**పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్**

అమరావతి,జూన్27(సాక్ష్యం): రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధిని 20 శాతానికి తీసుకెళ్లి.. సీఎం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను నెరవేరుస్తామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ రంగం ద్వారా యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. శుక్రవారం విజయవాడలో జీఎఫ్ఎస్టీ టూరిజం కాంక్లేవ్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో పర్యాటక రంగం పూర్తి నిరాదరణకు గురైందని విమర్శించారు. గత ప్రభుత్వ విషాద ఛాయలు మళ్లీ పునరావృతం కాకుండా చేస్తామని తెలిపారు. ఈ రంగంలో ఆకాశమే హద్దు – అవకాశాలు వదలొద్దు అన్న సీఎం సూచనలతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులకు అవకాశం ఉన్న రంగమన్నారు. 974 కిలోమీటర్ల పొడవైన సముద్ర తీరం పర్యాటకాభివృద్ధికి అద్భుత అవకాశమని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. 2029కి 25 మిలియన్ ఉద్యోగాలు సృష్టించాలని... 2.42 లక్షల కోట్లు పర్యాటకం ద్వారా దేశానికి వస్తోందని కేంద్ర పర్యాటకశాఖ కార్యదర్శి సుమన్ బిల్లా తెలిపారు. పర్యాటక రంగంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. 75 కొత్త విమానాశ్రయాలు దేశంలో నిర్మితం అయ్యాయని.. ఇండిగో, టాటాల సంస్థలే 1000కి పైగా విమానాలు నడుపుతున్నాయని చెప్పారు. మనం ఇంకా 5 శాతంగానే పర్యాటకం ఉండడానికి కారణాలు ఏమిటన్నది విశ్లేషించుకోవాలని అన్నారు. దేశంలో 250 కోట్ల మంది ప్రయాణాలు చేస్తున్నారని.. అందులో 47 కోట్ల మంది హోటళ్లు, షాపింగ్ కోసం పర్యాటకానికి వస్తున్నారని చెప్పారు. ఈ సంఖ్య పెద్దదే అయినా ఇంకా పెంచుకోవాల్సి ఉందన్నారు. ర్యాటక ప్రాజెక్టు పెట్టాలంటే మన దేశంలో 56 లైసెన్సులు తీసుకోవాల్సి ఉంటోందని.. ప్రతీ లైసెన్సుకు 60 రోజుల సమయం పడుతోందన్నారు. సింగపూర్‌లో కేవలం 25 లైసెన్సులు రెండు వారాలు మాత్రమే పడుతోందని... లైసెన్సుల జారీ వేగం పెరగాలని అభిప్రాయపడ్డారు. ఏపీ పర్యాటక పాలసీ పెట్టుబడులను ఆకర్షించేలా ఉందని... రాష్ట్రానికి చాలా ప్రకృతి వనరులు ఉన్నాయన్నారు. తిరుపతి లాంటి చోట్ల 10 వేలకు పైగా బ్రాండెడ్ హోటల్ రూములు అవసరం ఉంటే ప్రస్తుతం ఇవి వెయ్యిలోపే ఉన్నాయని అన్నారు. కనీసం 3 – 4 రోజుల పాటు పర్యాటక ప్రాంతాల్లో ఉండేలా ఏర్పాట్లు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తిరుపతి లాంటి ప్రాంతాలు ఏపీలో చాలా ఉన్నాయని.. బౌద్ధ క్షేత్రాలు, ఎకో టూరిజం, బీచ్‌లు ఉన్నాయని, కోనసీమ, అరకు, పాపికొండలు లాంటి ప్రాంతాలను చాలా అభివృద్ధి చేయాల్సి ఉందని సుమన్ బిల్లా పేర్కొన్నారు.

## విద్యుత్ ఛార్జీలను పెంచే ప్రసక్తి లేదు

**మరోమారు స్పష్టం చేసిన మంత్రి గొట్టిపాటి**

విశాఖపట్నం,జూన్27(సాక్ష్యం): కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వం ప్రజలపై తొమ్మిది సార్లు విద్యుత్ భారాలు మోపిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లోపు వీలైనంత వరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. శుక్రవారం విశాఖపట్నంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. రాయలసీమ ప్రాంతంలో సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీలను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. 24 గంటల పాటు గ్రీన్‌ఎనర్జీని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఉద్ఘాటించారు. రూ.14 కోట్ల వ్యయంతో విశాఖపట్నంలో సూపర్ ఈసీబీసీ భవనాన్ని నిర్మించి ప్రారంభించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ భవనం 50 శాతం వరకు విద్యుత్ ఆదా చేస్తోందని అన్నారు. సూపర్ ఈసీబీసీ భవనంలో విద్యుత్ ఉద్యోగుల శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ శిక్షణ కేంద్రం దేశంలోనే గొప్ప గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఏపీవ్యాప్తంగా విద్యుత్ శాఖలో 180 మందికి కారుణ్య నియామకాలు చేశామని వెల్లడించారు. ఏపీలో విద్యుత్ కనెక్షన్ లేని గృహం ఉండకూడదని సీఎం చంద్రబాబు తనను ఆదేశించారని అన్నారు. మారుమూల గిరిజన తండాలకు కూడా విద్యుత్ సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. విశాఖపట్నం ప్రాంతంలో ఉన్న ప్రజలంటే సీఎం చంద్రబాబుకి అత్యంత ప్రేమ అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విద్యుత్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని ప్రభుత్వ సీఎస్‌ను కోరారు. భీమిలి ప్రాంతానికి టీసీఎస్, గూగుల్ ఇలా అనేక ఐటీ కంపెనీలు రానున్నాయని తెలిపారు. హౌసింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నామని అన్నారు. భవిష్యత్తులో యూనిట్ ఛార్జి మరింత తగ్గొచ్చని చెప్పారు. ఈసీబీసీ భవనం తమ భీమిలి ప్రాంతంలో ఉండటం చాలా అదృష్టమని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## చంద్రబాబు విజినరీ లీడర్

విశాఖపట్నం,జూన్27(సాక్ష్యం): యోగాంధ్ర కార్యక్రమంతో సరికొత్త రికార్డు సాధించామని.. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ యోగాంధ్రలో పాల్గొని విజయవంతం చేశారని బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య ఉద్ఘాటించారు. మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి సాధిస్తోందని వెల్లడించారు. రానున్న రోజుల్లో ఏపీ మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో బీజేపీ కూటమి ప్రభంజనం సృష్టిస్తుందని ధీమా వ్యక్తం చేశారు బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై బెంగళూరు సౌత్ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యుడు తేజస్వి సూర్య ప్రశంసల వర్షం కురిపించారు. చంద్రబాబు విజనరీ లీడర్...బాబు విజనరీపై దేశ విదేశాల్లో ప్రశంసల జల్లు కురుస్తోందని కొనియాడారు. శుక్రవారం ఎంపీ తేజస్వి సూర్య విశాఖపట్నంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే కర్ణాటకలో కాంగ్రెస్‌ని సొంత ఎమ్మెల్యేలే విమర్శిస్తున్నారని బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య ఎద్దేవా చేశారు. 2026 తమిళనాడు ఎన్నికల్లో కూడా బీజేపీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2026లో బీజేపీకి దక్షిణ భారత్‌లో ఒక గొప్ప సమయం రాబోతుందని ఆకాక్షించారు. త్వరలో కేరళలో కూడా బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్లలో అవినీతి, అరాచక పాలనను ఏపీ ప్రజలు చూశారని విమర్శించారు. అందుకే ఒక సమర్థవంతమైన, సుస్థిర కూటమికి అద్భుత మెజార్టీని ప్రజలు ఇచ్చారని బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పేర్కొన్నారు.

## సైనెడ్ హత్యలపై సంచలన తీర్పు

**నిందితులకు జీవిత కారాగార శిక్ష విధింపు**

విజయవాడ,జూన్27(సాక్ష్యం): సైనెడ్ ఉపయోగించి పది హత్యలు చేసిన నిందితులకు విజయవాడ న్యాయస్థానం జీవిత కారాగార శిక్ష, జరిమానాలను విధించింది. 2019వ సంవత్సరంలో ఏలూరులో కాటి నాగరాజు అనుమానాస్పద మృతిపై 174 సీఆర్‌పీసీ కేసు నమోదైంది. అప్పటి ఏలూరు డీఎస్పీ దిలీప్ కిరణ్, ఏలూరు రూరల్ సీఐ అనుసూరి శ్రీనివాసరావులు ఈ కేసు దర్యాప్తు జరిపారు. నాగరాజుని సైనెడ్ ఉపయోగించి హత్య చేశారని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఏలూరుకు చెందిన వెల్లంకి సింహాద్రిని, విజయవాడకు చెందిన షేక్ అమీనుల్లా బాబులను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌లో భాస్కర్‌ని కూడా సైనెడ్ ఇచ్చి చంపినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ విచారణలో మరో ఏడుగురిని కూడా సైనెడ్ ఇచ్చి హతమార్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. నిందితులు వెల్లంకి సింహాద్రి, షేక్ అమీనుల్లా బాబుపై నేరం రుజువు కావడంతో నిందితులకు జీవిత ఖైదుతో పాటు, ఒకొక్కరికి రూ. 25 వేలు జరిమానాను ఏడో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి బందెల అబ్రహం విధించారు.

## అక్టోబర్ నాటికి రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిచేయాలి

రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**కోదాడ జూన్ 27 (సాక్ష్యం )** అక్టోబర్ నాటికి ఎత్తిపోతల పథకం పూర్తి చసి అందుబాటులోకి తీసుకుని రావాలి అని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ మండలం రెడ్ల కుంట గ్రామంలో నిర్మించే రెడ్లకుంట ఎత్తిపోతల పథకం పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నందలా పవర్ కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎక్కువ మిషనరీ మనుషులను ఏర్పాటు చేసుకొని పనులను త్వరగా పూర్తి చేయాలి అని ఇరిగేషన్ అధికారులనీ కాంట్రాక్టర్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సి రమేష్ బాబు, డి ఈ శివధర్మతేజ్, సత్యనారాయణ, ఆర్ అండ్ బి ఎస్ ఈ సీతారామయ, డిఈ రమేష్, దేవాలయ చైర్మన్ సాదినేని అప్పారావు, నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గ బార్ అండ్ రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవాలి

– కూనూరు సంజయ్ దాస్ గౌడ్



**చిట్యాల జూన్ 27( సాక్ష్యం న్యూస్)బీ** నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ కనకదుర్గ బార్ అండ్ రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ఆధ్వర్యంలో చిట్యాల మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను కి ఫిర్యాదు చేయడం జరిగింది. బార్ అండ్ రెస్టారెంట్లో వినియోగదారులకు ఇచ్చే ఆహార పదార్థాలు నాణ్యత లేదని, ఆహార పదార్థాల్లో కృత్రిమ రంగులు వాడుతున్నారని,ఆహార పదార్థాలు సరైన పరిణామాల్లో ఇవ్వడం లేరని అధిక ధరలు వసూలు చేస్తున్నారని మూత్రశాల నిర్వహణ సరిగా లేదని, అపరిశుభ్రత ఉందని బార్ మరియు రెస్టారెంట్లో వసూలు చేస్తున్న అధిక ధరలకు వినియోగదారులకు చెల్లించే సేవలు సరిగా లేవని పార్కింగ్ కూడా సరిగా లేదని నిబంధనలు విరుద్ధంగా నడుస్తున్న కనకదుర్గ బార్ మరియు రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవాలని చిట్యాల మున్సిపల్ కమిషనర్ కు సంజయ్ దాస్ గౌడ్ పిర్యాదు చేశారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, బిజెపి జిల్లా మాజీ అధికార ప్రతినిధి చికిలంమెట్ల అశోక్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కన్నెబోయిన మహాలింగం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గ బార్ రెస్టారెంట్‌లో మున్సిపల్ అధికారుల తనిఖీ

– శ్రీ కనకదుర్గ రెస్టారెంట్ యజమానికి 2 వేల జరిమానా





**చిట్యాల జూన్ 27(సాక్ష్యం న్యూస్)బీ** నల్గొండ జిల్లా, చిట్యాల పట్టణంలో మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు శ్రీ కనకదుర్గ బార్ అండ్ రెస్టారెంట్ లో ఉన్నటువంటి వంటగదిని తనిఖీ చేయగా ఆహార పదార్థాలు తయారు చేయు వంటగది అపరిశుభ్రంగా ఉండడంతో మూత్రశాల నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో యజమానికి 2000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. మరోసారి ఇలానే పరిశుభ్రత పాటించకుండా ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటైజేషన్ ఇన్స్పెక్టర్ శ్రవణ్, వార్డ్ ఆఫీసర్ సురేష్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించండి అంటే అరెస్టులు చేశారా



**నారాయణఖేడ్ జూన్ 27( సాక్ష్యం న్యూస్ )** జిపి కార్మికులసమస్యలను పరిష్కరించాలని సిఐటియు చలో హైదరాబాద్ కార్యక్రమం తలపెట్టిన సందర్భంగా మనూరు మండల కేంద్రంలో కార్మికులను వెళ్లకుండా అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిపి కార్మిక యూనియన్ నాయకులు నర్సింలు ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు పెంచాలని అలాగే ప్రతి నెల జీతాలు ఇవ్వాలని వారికి ఈఎస్ఐ-పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని రిటర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని ప్రతి నెల సబ్బులు సరుపులు గ్లౌజులు ఇవ్వాలని చలో హైదరాబాద్ వెళ్తే అరెస్టు చేయడం అనేది దుర్మార్గమని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం గతంలో తమకు జీతాలు పెంచుతామని ఇచ్చిన ఆమెని నెరవేర్చాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. బాలప్ప సంజీవులు శంకర్ రాములు సంగయ్య తదితరులు ఉన్నారు

## విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, టీచర్లకు చదువుకున్న స్కూలుకు, కాలేజీకి మంచి పేరు తేవాలి ఎమ్మెల్యే



**బొల్లారం జూన్ 27 (సాక్ష్యం న్యూస్)** కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని బొల్లారం లో గ్లాండ్ ఫార్మా కంపెనీ సిఎస్ఆర్ నిధులతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కాలేజీ భవనాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూకోట్ల రూపాయలు ఖర్చు చేసి కాలేజి భవనాన్ని నిర్మించిన గ్లాండ్ ఫార్మా కంపెనీ సేవా భావాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ప్రభుత్వమే అన్ని పనులు చేయాలంటే సాధ్యంకాదని ప్రైవేట్ వ్యక్తులు, ప్రైవేట్ సంస్థలు కూడా ముందుకు వచ్చి బాధ్యత తీసుకుంటేనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని ఎమ్మెల్యే అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకున్న విద్యార్థులు కూడా ఎన్నో విజయాలు సాధిస్తున్నారని, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే ఎవరైనా విజయం సాధించవచ్చని అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో పాటు తను కూడా ప్రభుత్వ విద్యాసంస్థలలోనే చదువుకున్నామని ఎమ్మెల్యే అన్నారు. అలాగే నేడు సోషల్ మీడియా లో యువత కొట్టుకుపోతుందని, అవసరమైనంత వరకే సోషల్ మీడియాను వాడుకోవాలని, దానికి బానిసలు కాకూడదని రీల్స్ చూస్తూ టైం వేస్ట్ చేసుకోవద్దని విద్యార్థులకు హితవు పలికారు.విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, టీచర్లకు చదువుకున్న స్కూల్ కు, కాలేజ్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కాలేజీ అభివృద్ధి కోసం నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ. 25 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని హామి ఇచ్చారు. ఎంతో చరిత్ర ఉన్న కాలేజీ నూతన భవన ప్రారంభోత్సవాన్ని తను ముఖ్యఅతిథిగా రావడం తన అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు గ్లాండ్ ఫార్మా మేనేజింగ్ ట్రస్టీ రఘురామన్, డిఐఇఓ కిషన్, ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డెప్యుటి సెక్రటరీ యాదగిరి, కాలేజీ ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి ఇతర కాలేజీ సిబ్బంది, కంటోన్మెంట్ మాజీ వైస్ ప్రెసిడెంట్ జయప్రకాష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అర్విండ్, సీనియర్ కాంగ్రెస్ లీడర్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మురళీ ముదిరాజ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు , విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### కనీస వేతనాలు కల్పించని పరిశ్రమ

## యాజమాన్యాలపై చర్యలు చేపట్టాలి

బోయ రాంచందర్



**చౌటుప్పల్ జూన్ 27 (సాక్ష్యం)** కనిస వేతనాలు అమలు చేయకుండా కాసులు దండుకుంటు కార్మికుల జీవితాల తో చలగాట మాడుతున్న పరిశ్రమ యాజమానలపై చర్యలు చేపట్టాలని కోరుతూ శుక్రవారం ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ బోయ రాంచంధర్, ఐ ఎన్ టి యు సి చౌటుప్పల్ మండల బ్లాక్ అధ్యక్షులు కంచర్ల జంగయ్య,రామన్న పేట మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని తెలంగాణా రాష్ట్ర మినిమమ్ వేజెస్ కమిటీ చైర్మన్ జనక్ ప్రాసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన మినిమమ్ వేజెస్ కమిటీ చైర్మన్ త్వరలో పరిశ్రమలు సందర్శించి సమగ్ర విచారణ చెపడతానని కార్మికులకు తగిన న్యాయం చెపడతానని కనీస వేతనాలు అమలు చేయని పరిశ్రమలపై చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## మన్నే కుల సంఘం తహాశీల్దార్ జయరాం వినతిపత్రం




**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లాలో మన్నే కుల సంఘం తరపున సంగారెడ్డి మండల తహాశీల్దార్ జయరాం కు వినతి పత్రం అందజేయడం జరిగింది విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని మన్నే 44 కుల సర్టిఫికెట్ సకాలంలో అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మన్నే నారాయణ, ప్రధాన కార్యదర్శిమన్నే వెంకట్ సంయుక్తకార్యదర్శి.మన్నే శ్రీనివాస్.కోశాధికారిమన్నే ఈశ్వరయ్య ఉపాధ్యక్షులు.మన్నే శివకుమార్ మన్నే రాములుమన్నే రవిమన్నే రాజేందర్ మన్నే కృష్ణమన్నే మధు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ నూతన భవనానికి ఐదు ఎకరాల స్థలం

– అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి వెల్లడి





**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ (27) :** ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలో బీసీ హాస్టల్ నిర్మాణానికి స్థల సేకరణ జరిపినట్లు శుక్రవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నందిపేట్ మండలంలో పర్యటించారు. కుదాన్పూర్ గ్రామంలో బీసీ హాస్టల్ నూతన భవన నిర్మాణం కొరకు ఐదు ఎకరాల అనువైన స్థలం అధికారులతో కలిసి గుర్తించడం జరిగింది. ఈ నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపాలని అధికారులకు ఆయన ఆదేశించారు. అనంతరం ఐలాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టడాలను పరిశీలించడం జరిగింది. మండల కేంద్రంలో అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్లపై, వన మహోత్సవం, చేరువల పై సమీక్ష చేశారు. చెట్లు నాటడం తో పాటు రక్షణ కూడా చేయాల్సిన బాధ్యత అధికారులదని అటవీ భూముల నుంచి మోరం తవ్వకుండా చూడాలని రెవెన్యూ అధికారులతో కలిసి భూములు గుర్తించాలని ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ ఆస్తులు రక్షించాలని కోరారు. అనంతరం ఎస్సారెస్పీ పరివాహక ప్రాంతాన్ని అటవీశాఖ అధికారులతో కలిసి సందర్శించడం జరిగింది అతి త్వరలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం అని నిధులు మంజూరు అయినట్లు తెలిపారు

## వెలమ సంక్షేమ సంఘం అధ్వర్యంలో వనభోజనాలు



**ఖానాపురం జూన్ 27 (సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలం ధర్మరావుపేట వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించి గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆరోగ్యంగా పాడిపంటలతో కలికాలం వర్ధిల్లాలని సమయానికి వానలు పడి పంటలు బాగా పండాలని మొక్కులు చెల్లించి వన భోజనాలకు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వరంగల్ ఉమ్మడి జిల్లా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు నడిపెల్లి వెంకటేశ్వర్ రావు పాల్గొని రామాలయం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ధర్మరావుపేట వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. వరంగల్ జిల్లా సభ్యతాలలో 65 మంది సభ్యులు సభ్యత్వం నమోదు చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు తక్కళ్ళపెల్లి రవీందర్ రావు, ఈసీ మెంబర్ గండ్ర గోపాలరావు ,గ్రామ అధ్యక్షులు నడిపెల్లి రాజేశ్వర్ రావు ,కమిటీ కార్యదర్శి అద్దూరు మోహన్ రావు ఉపాధ్యక్షులు కొలుగోరి రవీందర్ రావు , సభ్యులు కత్తుల వెంకటేశ్వరరావు ఆరెల్లి రామచంద్రరావు ,పల్లెపాటి సంపత్ రావు ,కోదాటి రవీందర్ ,నాగినేని వెంకన్న , కత్తుల సంపత్ రావు ,పోల్సాని విద్యాసాగర్ రావు తీగల విద్యాసాగర్ రావు ,బొంపల్లి వెంకటేశ్వరరావు , ఎర్రబెల్లి విజయ్ కుమార్ ,సూర్నేని భుజంగారావు, ఎర్రబెల్లి వెంకటేశ్వర్ రావు ,తీగల దేవేందర్ ,నిమ్మాని కిషన్ రావు , పున్నమినేని దేవేందర్ , పున్నమిని రంజిత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు పక్కా ఇల్లు నిర్మించాలనే ప్రభుత్వ ఉద్దేశ్యం

– ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలి

– పెద్ద శంకరంపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ – మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి 27 జూన్ (సాక్ష్యం న్యూస్)** అర్హులైన నిరుపేదలకు పక్కా ఇల్లు నిర్మించాలనే ప్రభుత్వ ఉద్దేశమని, ఫ్రైడే డ్రై డే పటిష్టంగా అమలు పరచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం పెద్ద శంకరంపేట్ మండలం కమలాపూర్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులను పరిశీలిస్తూ మరియు గ్రామంలోని పరిసరాలను ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో సంబంధిత అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 9 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, 4,500 ఇండ్లు గ్రౌండింగ్ చేయడం జరిగిందని కొన్ని ఇండ్లు పిల్లర్ స్థాయిలో ఉన్నాయని, మండలంలో ఇండ్ల నిర్మాణ ప్రక్రియకు లబ్ధిదారులు మొగ్గు చూపుతూ ఇండ్లు మొదలు పెడతామని ముందుకు వస్తున్నారని, బేస్మెంట్ పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లకు పంచాయతీ సెక్రెటరీ ద్వారా ఫోటో తీసి పంపిన వారం రోజుల్లోనే లబ్ధిదారుని ఎకౌంట్లో ₹1,00,000 రూపాయలు జమవుతున్నాయని తెలిపారు. ఇండ్లు నిర్మాణం చేపట్టే లబ్ధిదారులు 400-500 %ాఖీ% లోపలే నిర్మించుకోవాలని అనుకున్న రేటులో 5 లక్షల రూపాయలతో పూర్తవుతుందన్నారు.. నిస్సాయిత, నిరుపేద, అర్హులైన లబ్ధిదారులకు పక్కా ఇల్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యాల మేరకు పనిచేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.అనంతరం గ్రామంలో డ్రై డే-డ్రై డే కార్యక్రమాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి , సీజనల్ వ్యాధుల నివారణకు అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఓపెన్ ప్లాట్లు, జనావాసాల మధ్య ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నట్లు గమనిస్తే ఆయిల్‌బాల్స్ వేయాలని, గంబూషియా చేప పిల్లలను వదలాలని పిచికారి మందు వేయించాలని, దోమలు వ్యాప్తి చెందకుడా ఫాగింగ్ చేయించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారిగా నివేదికలు తెప్పించుకుని నిశిత పర్యవేక్షణ జరపాలని సూచించారు. ప్రతీ ఇంటిని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సందర్శించాలని, ఇంటి లోపల, పరిసరాల్లో నిల్వ నీరు చెత్తాచెదారం లేకుండా చూసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డెంగీ, మలేరియా వంటి ప్రమాదకరమైన విష జ్వరాల వల్ల అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ పాలనలో సాధ్యం

– కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ లాల్ సాహెబ్

**ఖానాపురం జూన్ 27(సాక్ష్యం న్యూస్ ) :** పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమని బుధరావుపేట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ లాల్ సాహెబ్ అన్నారు. ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామంలో షేక్ నజీయాషరీఫ్ ,ఇమాంభీ హుస్సేన్ మియా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గుపోసి భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా లాల్ సాహెబ్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు అవుతాయన్నారు.ప్రభుత్వం సూచించిన నిబంధనాల మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని,పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, విద్యా, వైద్యం,సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు 40 డైట్ చార్జెస్, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూ గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డ్స్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,సన్న బియ్యం పంపిణీ,2 లక్షల లోపు రైతు రుణమాఫీ,తదితర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్, మాజీ వార్డ్ సభ్యులు ఎస్ కె చాంద్ పాషా ,సీనియర్ నాయకులు శుక్రుమియా,జాన్ షరీఫ్, యూత్ నాయకులు పాషా, జీలని, బుధరావు పేట గ్రామ కార్యదర్శి దోమల రజిత ,కారోబర్ సురేష్, సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణలక్ష్మి - షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :జూన్ 27** తొర్రురు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి %-% షాది ముబారక్ పథకాల్లో భాగంగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, మొత్తం 72 మంది లబ్ధిదారులకు ₹72,08,352 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాలు ప్రభుత్వం ప్రజలపై చూపుతున్న మనసు పెద్దదనానికి నిదర్శనం. పేద కుటుంబాల్లో పెళ్లిళ్లు ఆర్థిక భారంగా మారకుండా చేయడం కోసం ఈ పథకాలు అమలవుతున్నాయి. శుక్రవారం రోజున చెక్కులు అందుకుంటున్న ప్రతి కుటుంబం కొత్త ఆశతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాం అని అన్నారు. ఈ పథకాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తూ వారి భవిష్యత్తు బాగుండేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. పథకాల అమలులో పారదర్శకతకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ సహాయం చేరేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, పార్టీ శ్రేణులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు..

## బీఆర్ఎస్ శ్రేణుల పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిక



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: జూన్ 27** కొడకండ్ల మండలంలోని మైదం చెరువు తండాలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన శ్రేణులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఉపసర్పంచ్ నరేష్ నాయక్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, కొత్తగా పార్టీలో చేరినవారికి కండువాలు కప్పి ఆహ్వానించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఒక్కరికి కాదు, ప్రతి కార్యకర్తకు ఓ వేదిక. పాత, కొత్త అన్న తేడా లేకుండా పార్టీ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుంది. ప్రజలకు సేవ చేసే ధ్యేయంతో మీరు పనిచేస్తే, పార్టీ అండగా నిలుస్తుంది అని తెలిపారు..టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలను మేం కంటికి రెప్పలా కాపాడుకుంటాం. మీపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం మన బాధ్యత. ప్రజలతో మమేకమవుతూ పార్టీ సిద్ధాంతాలను అందరికీ చేరవేయాలి అని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ చేరికలతో మైదం చెరువు తండాలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలమొరిగిందని నాయకులు అభిప్రాయపడ్డారు..

## డాక్టర్ అశోక్‌ను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 27 (సాక్ష్యం న్యూస్)** ఇటీవల ఒక సేవా కార్యక్రమానికి చిన్న గూడూరు కు వెళ్తుండగా ఎదురుగా స్పీడుగా వస్తున్న ట్రిపుల్ రైడర్ యూత్ స్పోర్ట్స్ బైక్ ఢీకొట్టగా ఘోర రోడ్డు ప్రమాదానికి గురై తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకుని, ప్రాథమిక చికిత్స మానుకోటలో చేయగా తదుపరి ఉన్నత స్థాయి చికిత్స కోసం హనుమకొండలోనీ ఒక ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొంది మానుకోటకు చేరుకున్న ప్రముఖ సామాజికవేత్త, హెూమియోపతి వైద్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్ పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్టర్ అశోక్ త్వరగా కోలుకొని మళ్లీ సమాజసేవలో పునరంకితం కావాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని అడ్వకేట్స్ కాలనీలో డాక్టర్ అశోక్ ను పరామర్శించిన వారిలో సుశ్రుత హాస్పిటల్ అధినేత డాక్టర్ మాలోతు రవీంద్ర నాయక్, బిజెపి నాయకులు ధారా వెంకటేశ్వర్లు, రానా, పైండ్ల శ్రీనివాస్ లతోపాటు పలు బిసి,ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

- ఈ నిర్ణయం తమ కుటుంబాలకు, గ్రామాభివృద్ధికి ఎంతో మేలుచేస్తుంది: ఎమ్మెల్యే డా మురళీ నాయక్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 27 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామంలో, భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీకి చెందిన 50 కుటుంబాలు ఈరోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ , డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ రెడ్డి , ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక రాజకీయాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎమ్మెల్యే ఈ కుటుంబాలకు సాదరంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, వారిని పార్టీలోకి ఆహ్వానించారు.బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం గ్రామ అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం, ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం వీరి అసంతృప్తికి కారణం.. ఎమ్మెల్యే డా మురళీ నాయక్ .ప్రజల కోసం ఎమ్మెల్యే చేస్తున్న కృషి, గ్రామాభివృద్ధి పట్ల వారు చూపుతున్న శ్రద్ధ వీరిని పార్టీ మారేలా చేసింది..కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పథకాలతో తమ జీవితాల్లో మెరుగుదల సాధ్యమవుతుందని భావించి, పార్టీ మారారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ.. ఈ 50 కుటుంబాలను కాంగ్రెస్ పార్టీకి స్వాగతిస్తూ, గ్రామం అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీని విడిచిపెట్టి, కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు గ్రామ ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తమ కుటుంబాలకు, గ్రామాభివృద్ధికి ఎంతో మేలుచేస్తుందని భావించారు..ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## డోర్నకల్ ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ కమిషనర్

- మున్సిపల్ కమిషనర్ రామడుగు విజయానంద్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 27 (సాక్ష్యం న్యూస్)** మరిపెడమున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టి శుక్రవారం డోర్నకల్ నీయోజకవర్గ శాసన సభ్యులు డిప్యూటీ స్పీకర్ జాటోత్ రామచంద్రనాయక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీలో జరగాల్సిన అభివృద్ధిపై ప్రజల అవసరాల కనుగుణంగా మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని పట్టణ ప్రజలకు ఎటువంటి ఆసౌకర్యాలు కలగకుండా పరిపాలన సాగించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను నిరుపేదలకు అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారని అన్నారు.



## మెదక్, రామాయంపేట, మున్సిపాలిటీలు అభివృద్ధి

దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు

శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 27 జూన్** మెదక్ రామయంపేట్ మున్సిపల్ కమిషనర్స్, మున్సిపల్ డీఈలు,తో కలిసి పట్టణ అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే మైనంపల్లి సమీక్ష నిర్వహించారు. నేపథ్యంలో 32 వార్డులలో గల సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వివిధ శాఖలతో అధికారులతో కలిసి ఒకరికొకరు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా డ్రైనేజీ,రోడ్లపై ప్రత్యేక దృష్టి సాధించామని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. వార్డుల్లో ఇంకా ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులతో మున్సిపల్ తాజా,మాజీ కౌన్సిలర్లతో ఎమ్మెల్యే సమీక్షించి వార్డుల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హవేలిగన్పూర్ తాసిల్దార్. సింధూ రేణుక, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీల్లో గంజాయి పట్టివేత

- స్థానిక ఎస్ఐ రాజు

**సాక్ష్యం న్యూస్ జూన్ 27 దంతాలపల్లి ప్రతినిధి** వాహనాల తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయి పట్టివేత దంతాలపల్లి మండల కేంద్రములో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ పి.రాజు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్దముప్పారం క్రాస్ రోడ్డు వద్ద ఈ నెల 26 వ తారకున వాహనాలు తనిఖీ చేస్తుండగా తొర్రూర్ మండలం వెలికట్ట శివారు పాలకేంద్రం నివాసి షేక్ ఫరూక్(18), వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మురిపిరాల గ్రామానికి చెందిన కుక్కల సాయికుమార్(20), వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన తాటికాయల సాయి కుమార్(18), సూర్యాపేట జిల్లా అంబేద్కర్ నగర్ చెందిన షేక్ నజీర్ అనే నలుగురు మైనర్ నిందితులు రెండు బైకులపై గంజాయి తరలిస్తు పట్టుపడ్డారని తెలిపారు వారి నుండి ఒక కేజి రెండు వందల గ్రాముల ఎండు గంజాయి, రెండు బైకులు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకొని సదరు నిందితులను తొర్రూర్ సిఐ గణేష్ అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్

మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 27 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, ఉల్లేపల్లి గ్రామంలో ఉల్లోజు ఉపేందర్ అనారోగ్యంతో మరణించగా వారి పార్థవా దేహానికి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు వారి వెంటబిఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అడవులు నరికి భూమి సాగు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

జిల్లా అటవీ శాఖ అధికారి నికిత



**(సాక్ష్యం న్యూస్) జుక్కల్ ప్రతినిది జూన్ 27** అడవుల్లో చెట్లను నరికి భూమి సాగు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా అటవీ శాఖ అధికారి నికిత అన్నారు.పెద్ద కొడపగల్ మండలములోని కాటేపల్లి శివారులోని అటవీ ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ మధ్యకాలంలో అటవీ ప్రాంతంలో చెట్ల నరుకుతు భూమి సాగు చేస్తున్నారని ఫిర్యాదులు రావడంతో అడవి ప్రాంతాన్ని పరిశీలించారు.చదును భూమి సాగు చేసిన అడవి ప్రాంతాన్ని పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. చెట్లు నరుకుతే ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో ప్రజలకు వివరించారు. అక్రమనకు గురి అయినా అటవి ప్రాంతాన్ని మళ్లీ మొక్కలు నాటుతామని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్డిఓ సునీత, ఎఫ్ఆర్ఓ రవికుమార్,అటవీశాఖ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జూన్.27 (సాక్ష్యం న్యూస్)** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ని వి.సి సమావేశ మందిరంలో స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మ చారీ లతో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని హై రిస్క్, హై డెన్సిటీ ఉన్న ప్రాంతాలను గుర్తించాలని, జిల్లాలో అధికంగా ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఉండాలని, ఫ్లైఓవర్ వద్ద రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలన్నారు. జంక్షన్‌లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని, అవసరమైన లైటింగ్ సౌకర్యం కల్పించాలని, జంక్షన్ల కంటే ముందు ఇరు వైపులా అవసర మైన బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థుల కు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిపించాలని అన్నారు. లారీలు, ట్రాక్టర్‌లు, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పని సరిగా రేడియం స్టిక్కర్లు ఉండాలని, . ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై విస్తృత ప్రచారం కల్పించాలని, బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను, యాక్సిడెంట్ ఏరియాలో స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని, ఆటో డ్రైవర్లకు, ట్రాక్టర్ డ్రైవర్లకు రోడ్డు భద్రత, మితిమీరిన వేగం పై అవగాహన కార్యక్రమాలు, అదేవిధంగా వాహనాలకు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తీసుకునే విధంగా అవగాహన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ తిరుపతి రావు, ఆర్అండ్‌బి ఈఈ భీమ్లా, డి.ఈ.ఓ డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, , బి.సి, మైనారిటీ అధికారులు ఎం.నరసింహస్వామి, శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు, వెల్ఫేర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాల సాధన కోసం ఇప్పటినుండే మెరుగైన విద్యా బోధన

- కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి
- పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో చేరేలా చూడాలి



**నిజామాబాద్ కలెక్టరేట్ (సాక్ష్యం న్యూస్) జూన్ 27 :** పదవ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ బడులు, కాలేజీలు, గురుకులాల్లో విద్యా సంవత్సరం ప్రారంభం నుండే మెరుగైన బోధన అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సాయంత్రం కలెక్టర్ విద్యా శాఖ పనితీరుపై అధికారులతో సమీక్ష జరిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్, గురుకులాలు, కేజీబీవీల నిర్వహణ తీరుతెన్నులు, గత సంవత్సరం సాధించిన ఫలితాల గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు సమీపించిన సమయంలో హడావుడి పడకుండా ఇప్పటి నుండే ప్రణాళికబద్ధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తే, అత్యుత్తమ ఫలితాలు వస్తాయని సూచించారు. మండల విద్యాశాఖ అధికారులతో, కాంప్లెక్స్ హెచ్.ఎం లతో క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ ప్రభుత్వ బడులలో కార్పొరేట్ కు దీటుగా విద్యా బోధన జరిగేలా చూడాలని జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ ను ఆదేశించారు. గణితం, ఆంగ్లం, సామాన్య శాస్త్రం వంటి సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తిస్తూ, అలాంటి వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో చేరేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. పదవ తరగతి పూర్తి చేసుకుని పై చదువులలో చేరని వారిని గుర్తిస్తూ, ఒక్కో విద్యార్థి వారీగా పూర్తి వివరాలు సేకరించాలని, వారిని సంప్రదించి కాలేజీలలో ప్రవేశాలు పొందేలా చొరవ చూపాలని కలెక్టర్ హితవు పలికారు. ఆర్థిక పరిస్థితి, ఇతరాత్ర కారణాల వల్ల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా చూడాలని అన్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో పంపిణీ జరిగాయని తెలిపారు నోట్ బుక్కులు కూడా 80 శాతం వరకు పంపిణీ అయ్యాయని మిగతా వాటిని కూడా జిల్లాకు కేటాయించబడిన వెంటనే విద్యార్థులకు ఆయా పాఠశాలల వారీగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక జత ఏకరూప దుస్తులు ఇప్పటికే విద్యార్థిని విద్యార్థులకు అందించామని, రెండవ జత యూనిఫామ్ లను మహిళా స్వయం సహాయక సంఘాలు త్వరగా కుట్టించి ఇచ్చేలా కృషి చేయాలని అన్నారు. మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన మరమ్మతు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని, అన్ని వసతులు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో పూర్తి స్థాయిలో అడ్మిషన్లు జరిగేలా చొరవ చూపాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఐఈఓ రవికుమార్, డీఈఓ అశోక్, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు స్రవంతి, రజనీ, నాగోరావు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల ప్రాంతీయ సమన్వయకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సిర్నాపల్లి బస్సును నడిపించండి సార్



**ఇందల్వాయి మండలం (సాక్ష్యం న్యూస్)** ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి గ్రామ విడిసి గ్రామ ప్రజలు పిల్లలకు బస్సులు సరిపోక ఇబ్బందుల పాలవుతున్నారని గ్రామస్తులు వారి యొక్క ఆవేదన వ్యక్తం చేశారు గతంలో ఉన్న ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెండు సంవత్సరాల క్రితం నడిచే బస్సును ఆపేసినట్టు గ్రామ ప్రజలు తెలిపారు తక్షణమే డిపో మేనేజర్ స్పందించి స్కూల్ పిల్లలకు గ్రామస్తులకు ఎలాంటి సమస్యలు లేకుండా సిర్నపల్లి కిబస్సు బస్సును నడిపించాలని గ్రామస్తులు కోరారు సిర్నాపల్లి బస్సు లేక ఇబ్బందుల పాలవుతున్నారని గ్రామ ప్రజలు వారి యొక్క బాధ ను సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని వెంటనే రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి స్పందించి సిర్నాపల్లి కి బస్సును నడిపించే విధంగా చొరవ తీసుకోవాలని గ్రామస్తులు కోరారు ఈ రాజకీయ నాయకుడైన ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సౌకర్యాలు తెలుసుకుని ప్రజలకు మేలు చేయాలి అని అనుకుంటారు కానీ ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తే ప్రజలు ఊరుకోరని గ్రామస్తులు అన్నారు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే భూపతిరెడ్డి చొరవ తీసుకొని మాకు ఈ యొక్క సౌకర్యం కల్పించగలరని కోరుతున్నాం ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామస్తులు స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.



# కొత్త రూల్స్ ప్రవేశపెట్టిన ఐసీసీ

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) నయా రూల్స్ ప్రవేశపెట్టింది. ఆటను మరింత రసవత్తరంగా మార్చేందుకు ఈ రూల్స్‌ను తీసుకొచ్చింది. వీటిలో కొన్ని రూల్స్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో అమలు కానుండగా.. మరికొన్ని జూలై 2 నుంచి అమలులోకి రానున్నాయి. ఇప్పటికే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో స్టాప్ క్లాక్ రూల్‌ను అమలు చేస్తున్నారు. స్లో ఓవర్ రేట్‌ను కట్టడి చేసేందుకు ఐసీసీ ఈ రూల్ తీసుకొచ్చింది. ఈ రూల్ ప్రకారం ఓవర్ ముగిసిన తర్వాత మరో ఓవర్‌ను 60 సెకన్లలో మొదలుపెట్టాల్సి ఉంటుంది. తాజాగా టెస్ట్ క్రికెట్‌లోనూ ఈ స్టాప్ క్లాక్ రూల్‌ను ఐసీసీ ప్రవేశపెట్టింది. ఈ రూల్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27తోనే అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. ఈ రూల్ ఉల్లంఘిస్తే అంపైర్లు రెండు సార్లు వార్నింగ్ ఇస్తారు. మూడో సారి కూడా రిపీట్ అయితే ఐదు పరుగులు పెనాల్టీగా విధిస్తారు. బ్యాటింగ్ జట్టుకు అదనంగా 5 పరుగులు ఇస్తారు. అదే సమయంలో బౌలింగ్ జట్టు నుంచి 5 పరుగులను కట్ చేస్తారు. అయితే ప్రతీ 80 ఓవర్ల తర్వాత ఈ రూల్ రీస్టార్ట్ అవుతుంది. వన్డే, టీ20ల్లో ఈ రూల్ 2024 జూన్ నుంచే అమలు చేస్తున్నారు. ప్రస్తుతం వన్డే క్రికెట్‌లో రెండు బంతులు వాడుతున్నారు. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచి 50 ఓవర్ల వరకు రెండు బంతులు ఉపయోగిస్తున్నారు. ఐసీసీ సవరించిన రూల్ ప్రకారం 34 ఓవర్ల వరకే రెండు కొత్త బంతులు వాడాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఈ రెండు బంతుల్లో నుంచి ఒక్క బంతిని మాత్రమే ఉపయోగించాలి. బంతుల ఆకారం దెబ్బతినకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అనివార్య కారణాలతో మ్యాచ్ 35 ఓవర్లు లేదా అంతకు లోపే కుదించితే ఒక్క బంతితోనే ఆడాల్సి ఉంటుంది. ఈ రూల్ జులై 2న జరగనున్న శ్రీలంక- బంగ్లాదేశ్ మ్యాచ్‌తో అమల్లోకి రానుంది. బౌండరీ లైన్‌పై ఫీల్డర్లు చేసే క్యాచ్ విన్యాసాలపై ఐసీసీ ఆంక్షలు విధించింది. ముఖ్యంగా ఫీల్డర్ బంతిని క్యాచ్ పట్టి.. ఆ తర్వాత సమన్వయం కోల్పోయి బౌండరీ లైన్ దాటినప్పుడు బంతిని గాల్లోకి విసిరేసి మళ్లీ అందుకోవడం చేస్తుంటారు. గతంలో బౌండరీ లైన్‌పై నేలకు తాకకుండా బంతిని ఎన్నిసార్లు పట్టుకున్నా అనుమతించేవారు. కానీ ఇక నుంచి బౌండరీ లైన్ ధాటరంటే.. మళ్లీ లోపలికి వచ్చి మాత్రమే బంతిని పట్టుకోవాలి. బయట మరోసారి బంతిని అందుకునేందుకు అవకాశం లేదు. అలా అందుకుంటే సిక్సర్‌గానే పరిగణిస్తారు. ఒకే ప్రయత్నంలో బంతిని లోపలికి వేసి వచ్చి క్యాచ్ అందుకోవాలి. కరోనా సమయంలో బంతికి సెలైవా(ఉమ్మి) రాయడాన్ని ఐసీసీ నిషేధించింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఈ నిషేధాన్ని ఎత్తివేసినా..అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగుతోంది. అయితే బౌలింగ్ టీమ్ బంతి మార్పు కోసం ఉద్దేశపూర్వకంగా ఉమ్మి రాసినా.. మార్చడం తప్పనిసరి కాదు. బంతి మార్పు అనేది అంపైర్లు తుది నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ఉద్దేశపూర్వకంగా షార్ట్ రన్ తీస్తే.. ప్రస్తుతం ఉన్న ఐదు పరుగుల పెనాల్టీ రూల్ కొనసాగుతుంది. అయితే, ఇప్పుడు బౌలింగ్ జట్టు తదుపరి డెలివరీకి ఏ బ్యాటర్ స్ట్రైక్‌లో ఉండాలో ఎంచుకోవచ్చు. వ్యూహాత్మకంగా షార్ట్ రన్స్ తీసుకోవడాన్ని నిరోధించేందుకు ఐసీసీ ఈ రూల్ తీసుకొచ్చింది. ప్రస్తుతం నో బాల్‌కు ఫీల్డర్ క్యాచ్ పడితే.. క్యాచ్ సరిగ్గా పట్టారా లేదా? అనేది పరిశీలించేవారు కాదు. కానీ ఇకపై నోబాల్ క్యాచ్‌లను కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తారు. క్యాచ్ సరిగ్గా పడితే నోబాల్ ద్వారా వచ్చే ఒక్క పరుగు మాత్రమే ఇస్తారు. ఒకవేళ క్యాచ్ సరిగ్గా పట్టకపోతే.. బ్యాటింగ్ జట్టు ఎన్ని పరుగులు తీస్తే అన్ని పరుగులతో పాటు నోబాల్ రన్ కూడా కలుపుతారు. ఎల్బీడబ్ల్యూ వికెట్ల విషయంలో ఖచ్చితమైన డీఆర్ఎస్ నిర్ణయాల కోసం స్టంప్స్, బెయిల్స్ లైన్‌ను వికెట్ జోన్‌గా పరిగణిస్తారు. ఇది ఎల్బీడబ్ల్యూ నిర్ణయాల్లో ఖచ్చితత్వం తీసుకురానుంది. గతంలో ఎల్బీడబ్ల్యూ నిర్ణయాల కోసం డీఆర్ఎస్‌లో 'వికెట్ జోన్'అనేది స్టంప్స్ కొత్త ఊహాత్మ ప్రాంతాన్ని కలిగే ఉండేది. ఇది బంతి స్టంప్స్‌కు తగిలినట్లు సాంకేతికంగా చూపించినా.. 50 శాతం కంటే తక్కువగా స్టంప్స్‌కు తగిలితే అంపైర్ కాల్ కింద బ్యాటర్‌కు నాటౌట్ ఇచ్చేవారు. ఇప్పుడు వికెట్ జోన్ అనేది స్టంప్స్ మరియు బెయిల్స్ యొక్క అసలు భౌతిక అవుట్‌లైన్‌గా ఉంటుంది. కొత్త వైడ్ బాల్ రూల్ ప్రకారం.. బౌలర్ బంతిని వేసే సమయంలో బ్యాటర్ కాళ్ల స్థానాన్ని పరిగణలోకి తీసుకుంటారు. ఆ తర్వాత బ్యాటర్ కదిలినా ఈ స్థానాన్ని పరిగణలోకి తీసుకొనే వైడ్‌పై నిర్ణయం తీసుకుంటారు. కంకషన్ రిప్లేస్‌మెంట్ రూల్స్‌ను కూడా ఐసీసీ మార్చింది. మ్యాచ్‌కు ముందే కంకషన్ సబ్‌స్టిట్యూట్ లిస్ట్ ఇవ్వాలి. ఒక ఆటగాడు కంకషన్ గాయానికి గురై జట్టుకు దూరమైతే.. అతను మరో మ్యాచ్ ఆడేందుకు కనీసం ఏడు రోజుల విశ్రాంతి తీసుకోవాలి. ఆటగాళ్ల భద్రత, శ్రేయస్సు కోసం ఈ మార్పు చేశారు. అక్టోబర్ 2025 నుంచి ఆరు నెలల పాటు ప్రయోగాత్మకంగా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఇంజ్యూరీ రిప్లేస్‌మెంట్ రూల్ అమలు చేయనున్నారు. ఈ రూల్ ప్రకారం మ్యాచ్ ప్రారంభమైన తర్వాత మైదానంలో తీవ్రమైన గాయానికి గురైన ఆటగాడి స్థానంలో లైక్-ఫర్ లైక్ ఆటగాడితో భర్తీ చేయవచ్చు.

# కేఎల్ రాహుల్ కమిట్మెంట్ అమోఘం..

భారత దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రెడ్ బాల్ ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో కేఎల్ రాహుల్ జట్టులో సీనియర్ మోస్ట్ బ్యాటర్ గా నిలిచాడు. తొలి టెస్టులో సీనియర్ గా తన టెంపర్ మెంట్ ను చూపించాడు. ఫస్ట్ ఇన్నింగ్స్ లో 42 పరుగులు చేసిన రాహుల్, రెండో టెస్టులో అద్భుత సెంచరీతో (137 రన్స్)తో అదరగొట్టాడు. అయితే ఇటీవలే బిడ్డకు తండ్రి అయిన రాహుల్.. ఇంగ్లాండ్ టూర్ ను స్కిప్ చేయకుండా, తన కమిట్మెంట్ ను చూపించాడు. ఈ మ్యాచ్ లో సీనియర్ ప్లేయర్ గా తన విలువేంటో చాటి చెప్పాడు. తాజాగా అతనిపై మాజీ క్రికెటర్, ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్ హేమంగ్ బదానీ ప్రశంసలు కురిపించాడు. కమిట్మెంట్ విషయంలో రాహుల్ అద్భుతమైన వ్యక్తని పేర్కొన్నాడు. నిజానికి గత మార్చిలోనే రాహుల్ ఒక బిడ్డకు తండ్రి అయ్యాడని, ఐపీఎల్ ఆడుతూ, ఆ తర్వాత ఇంగ్లాండ్ టూర్ కు ముందుగానే వచ్చాడని బదానీ పేర్కొన్నాడు. ఇంగ్లాండ్ తో మ్యాచ్ కు ముందు ఇంట్రా స్క్వాడ్ మధ్య జరిగిన గేమ్ లో నూ పార్టిసిపేట్ చేశాడని తెలిపాడు. కావాలనుకుంటే సీనియర్ ప్లేయర్ గా ఈ మ్యాచ్ ను స్కిప్ చేసి, నేరుగా తొలి టెస్టులోనే ఆడేవాడని, అయితే కమిట్మెంట్ తోనే తను జట్టుతో పాటే వచ్చాడని తెలిపాడు. ఇక గతేడాది బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో ఓపెనర్ గా ఆడి సత్తా చాటినప్పటి నుంచి, రాహుల్ ఇదే స్థానంలో ఆడుతున్నాడు. ఇప్పటివరకు తన బ్యాటింగ్ ఆర్డర్ పై స్పష్టత లేదు. అయితే రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించడంతో తనకెంతో ఇష్టమైన ఓపెనింగ్ పొజిషన్ ను తను అస్వాదిస్తున్నాడు. ప్రస్తుత జట్టు యువరక్తంతో నిండి ఉండని, సీనియర్ ప్లేయర గా రాహుల్ వారికి మార్గదర్శకం చేస్తున్నాడని బదాని పేర్కొన్నాడు. కరుణ్ నాయర్ తప్ప మిగతా బ్యాటర్లు 30వ పడిలోపలే ఉన్నారని, ఇంగ్లాండ్ లో రాణించేందుకు అవసరమైన సలహాలు సూచనలు, మెళకువలు వారికి రాహుల్ నేర్పిస్తున్నట్లు చెప్పాడు. ముఖ్యంగా యశస్వి జైస్వాల్, కెప్టెన్ శుభమాన్ గిల్, నితీశ్ రెడ్డి, సాయి సుదర్శన్ లాంటి వారికి అందుబాటులో ఉంటూ, వారికి అవసరమైన గైడెన్స్ ఇస్తున్నాడని తెలిపాడు. మరోవైపు ఈ పర్యటనలో తొలి టెస్టులో రాహుల్ రాణించడంపై బదానీ ఆనందం వ్యక్తం చేశాడు. ఇక గతంలోనూ ఇక్కడ ఆడిన అనుభవం ఉన్న రాహుల్ మరింతగా రాణిస్తాడని విశ్వాసం వ్యక్తం చేశాడు. గతేడాది సీని నటుడు సునీల్ షెట్టి కూతురు, మాజీ హీరోయిన్ ఆతియా షెట్టిని రాహుల్ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే.





## జట్టులోకి కుల్దీప్ యాదవ్‌ను తీసుకోవాలి

ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైకేల్ క్లార్క్

ఇంగ్లండ్ గడ్డపై టీమిండియా విజయం సాధించాలంటే తుది జట్టులోకి లెఫ్టార్మ్ రిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను తీసుకోవాలని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైకేల్ క్లార్క్ అన్నాడు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా రాణించే సత్తా కుల్దీప్ యాదవ్‌కు ఉందని తెలిపాడు. తొలి టెస్ట్‌లో అతన్ని ఆడించకపోవడం టీమిండియా మేనేజ్‌మెంట్ బుద్ధి తక్కువ నిర్ణయమని విమర్శించాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా లీడ్స్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది.ఐదు రోజుల పాటు రసవత్తరంగా సాగిన ఈ మ్యాచ్‌లో ఐదు శతకాలు సాధించినా భారత్ విజయాన్నందుకోలేకపోయింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఏకైక స్పిన్నర్ రవీంద్ర జడేజాతో ఆడింది. అతను తీవ్రంగా నిరాశపర్చాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి ఒకే ఒక్క వికెట్ తీసాడు. ఈ మ్యాచ్ నేపథ్యంలో మాట్లాడిన మైకేల్ క్లార్క్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'భారత బౌలింగ్ విభాగంలో నేను ఎవర్నీ నిందించాలనుకోవడం లేదు. కానీ వారు కుల్దీప్ యాదవ్‌ను ఆడించాల్సింది. అతన్ని ఆడించకపోవడం బుద్ధి తక్కువ నిర్ణయం. ఎలాంటి పరిస్థితుల్లోనైనా వికెట్ తీసే సత్తా అతనికి ఉంది. తొలి టెస్ట్‌లో అతను మరింత ప్రభావం చూపేవాడు. బౌలింగ్ లైనప్ కంటే బ్యాటింగ్ డెప్త్‌కు టీమిండియా ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది. చాలా కాలంగా ఇలా చేస్తుంది. ఎక్స్‌ట్రా బ్యాటర్ ఉండటంతో పాటు బ్యాటింగ్ డెప్త్ ఉండేలా జాగ్రత్తపడుతుంది. ఈ క్రమంలో వారు తమ నెంబర్ వన్ స్పిన్నర్‌ను కూడా పక్కనపెట్టేస్తున్నారు. ఇంగ్లండ్ గడ్డపై విజయం సాధించాలంటే 20 వికెట్లు తీయాలి. బుమ్రా స్టార్ పేసర్. అతను బౌలింగ్ విభాగానికి నాయకత్వం వహిస్తున్నాడు.కానీ ఇతర పేసర్ల నుంచి సహకారం లభించడంలేదు. కొన్నిసార్లు వారు బాగానే బౌలింగ్ చేసినా.. వికెట్లు తీయడం ఎలాగో నేర్చుకోవాల్సి ఉంది. వారి ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయాలి. జడేజా పెద్దగా ప్రభావం చూపలేదు. రెండో ఇన్నింగ్స్‌లో అతను లెఫ్టార్మ్ బ్యాటర్లను ఇబ్బంది పెడుతాడని భావించాను. కానీ అతను విఫలమయ్యాడు. అతను మరీ స్ట్రైట్‌గా బౌలింగ్ చేసినట్లు అనిపించింది.'అని మైకేల్ క్లార్క్ చెప్పుకొచ్చాడు.



# రెండో టెస్టులో బుమ్రా ఆడేది అనుమానం!!

మూలిగే నక్క మీద తాటి పండు పడినట్లు అయింది టీమిండియా తాజా పరిస్థితి. ఇప్పటికే తొలి టెస్టులో ఓడిపోయన బాధలో ఉన్న భారత జట్టుకు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా సేవలు దూరం కానున్నట్లు తెలుస్తోంది. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా ఐదు టెస్టుల సిరీస్ లో కేవలం మూడింటిలోనే తను ఆడించనున్నట్లు కోచ్ గౌతం గంభీర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తొలి టెస్టు తర్వాత రెండో టెస్టులో తను ఆడేది అనుమానంగా ఉందని బోర్డు వర్గాలు పేర్కొంటున్నాయి. జూలై 2 న బర్మింగ్ హామ్ లో ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే బుమ్రా ఆడకపోతే అతని స్థానంలో ఎవరు ఆడేది అనేదానిపై సంధిగ్ధం నెలకొంది. లెఫ్టార్మ్ పేసర్ అర్షదీప్ సింగ్, ఆకాశ్ దీప్ సింగ్ లలో ఒకరిని ఆడించే అవకాశముంది. ఇక తొలి టెస్టులో భారీగా పరుగులు సమర్పించుకున్న ప్రసిధ్ కృష్ణను కూడా పక్కన పెట్టే అవకాశముంది. ఇక ప్లేయింగ్ లెవన్ లో పలు మార్పులు ఉండే అవకాశమున్నట్లు సమాచారం. మూడో నెంబర్లో సాయి సుదర్శన్ కు బదులుగా కరుణ్ నాయర్ ను ఆడించడంతోపాటు పేస్ ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ ప్లేస్ లో తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డిని బరిలోకి దించవచ్చు. మరో బ్యాటర్ కావాలనుకుంటే సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ లో ఒకరిని ఆడించవచ్చు. తొలి టెస్టులో భారత బౌలర్లలో బుమ్రా మాత్రమే రాణించాడు. తొలి ఇన్నింగ్స్ లో ఐదు వికెట్లు తీసి ఇంగ్లాండ్ కు ముకుతాడు వేశాడు. తను చాలా ఎకానమీతో బౌలింగ్ చేసి ఇంగ్లాండ్ లో కాస్త కంగారూ పుట్టించాడు. తొలి టెస్టు ఓటమిలో ఉన్న టీమిండియాకు బుమ్రాను రెండో టెస్టులో ఆడించాలని మాజీలు సూచిస్తున్నారు. బర్మింగ్ హామ్ లో బుమ్రా ఆడకపోతే చాలా కష్టమని, ఒకవేళ ఆ టెస్టులో ఓడిపోతే 2-0తో వెనుకంజలో ఉండి, పుంజుకోవడం కష్టమని వ్యాఖ్యానించాడు. రెండో టెస్టుకు, తొలి టెస్టుకు మధ్య గ్యాప్ వారానికపైగా ఉండటంతో బుమ్రాను ఆడిస్తే మంచిదని పేర్కొన్నాడు. కావాలంటే వ్యవధి తక్కువగా ఉన్న మూడో టెస్టును బుమ్రా స్కిప్ చేస్తే సరిపోతుందని తెలిపాడు. మరోవైపు ఐదు టెస్టులను ఆడించాలని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ అభిప్రాయపడగా, గంభీర్ దాన్ని కొట్టిపారేశాడు. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా బుమ్రాను మూడు టెస్టులు మాత్రమే ఆడిస్తామని నిర్ణయమైపోయిందని, ఇప్పుడు దాన్ని మార్చే అవకాశం లేదని తెలిపాడు. మున్ముందు చాలా క్రికెట్ ఆడాల్సి ఉండటంతో బుమ్రా సేవలు అవసరమని వివరణ ఇచ్చాడు. ఏదేమైనా ఇంకా ఆరు రోజుల సమయం ఉండటంతో బుమ్రా రెండో టెస్టు ఆడటంపై ఉత్కంఠ నెలకొంది.

## అండర్-19 వన్డే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసం

ఇంగ్లాండ్‌తో జరుగుతోన్న అండర్-19 వన్డే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసం సృష్టించాడు. తన జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రేతో కలిసి అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అండర్ 19 వన్డే సిరీస్‌లో భారత్ తరపున వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రే ఓపెనింగ్ దిగారు. పరుగుల వరద పారించి.. ఇంగ్లాండ్‌పై తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. జూన్ 27న హెూవ్‌లో భారత్, ఇంగ్లాండ్ అండర్ 19 జట్ల మధ్య తొలి వన్డే మ్యాచ్ జరగనుంది. దీనికి ముందు వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రేతో కలిసి 3 మ్యాచ్‌ల్లో ఓపెనింగ్ పార్టనర్‌షిప్ దిగాడు. ఆ 3 మ్యాచ్‌ల్లో, వారిద్దరూ కలిసి 81 బంతుల్లో 123 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ సమయంలో వారిద్దరూ కలిసి 25 బౌండరీలు కొట్టారు. అందులో 5 సిక్సర్లు, 8 ఫోర్లు వైభవ్ సూర్యవంశీ.. 12 ఫోర్లు ఆయుష్ మాత్రే బాదాడు.ఇప్పటివరకు మూడు %ఖ19 వాణX%లలో తన కెప్టెన్‌తో కలిసి 123 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పిన వైభవ్ సూర్యవంశీ.. మొత్తంగా 5 సిక్సర్లు, 20 ఫోర్లతో ఇంగ్లాండ్‌కు సవాల్ విసిరారు. హెూవ్‌లో జరగనున్న %హణX% భారత అండర్ 19 జట్టు తరపున వైభవ్, ఆయుష్ ఓపెనింగ్ నాలుగోసారి దిగబోతున్నారు. అంతకుముందు వీరిద్దరూ కలిసి ఓపెనింగ్ చేసిన మూడు మ్యాచ్‌లు బంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంకలతో జరిగాయి. ఇంగ్లాండ్ %ఖ%19 జట్టుతో ప్రారంభం కానున్న సిరీస్ అనేక విధాలుగా ప్రత్యేకమైనదని చెప్పాలి. కుడిచేతి వాటం ఆయుష్ మాత్రే, ఎడమచేతి వాటం వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ ఈసారి వీక్షకులను ఆకట్టుకుంటుంది అనడంలో సందేహం లేదు.



## టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో నలుగురు టీమిండియా ఆటగాళ్లు!

టెస్ట్ కొత్త ర్యాంకింగ్స్‌ను ఐసీసీ ప్రకటించింది. ఈ సారి టీమిండియా నుంచి నలుగురు ఆటగాళ్లు టాప్-10లో చోటు దక్కించుకున్నారు. బ్యాట్స్‌మెన్ జాబితాలో ఇద్దరు కనిపిస్తే, బౌలర్ల జాబితాలో ఒకరు చోటు దక్కించుకున్నారు. ఆల్ రౌండర్ల జాబితాలో టీమిండియా ప్లేయర్ నంబర్ వన్ ప్లేస్‌లో ఉండటం విశేషం. ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న బౌలర్ టీమిండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా. హెడింగ్లీలో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్టులో 5 వికెట్లు తీసిన బుమ్రా 907 పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలుపుకున్నాడు. బుమ్రా తప్ప, టీం ఇండియా నుంచి మరే ఇతర బౌలర్



కూడా బౌలర్ల జాబితాలో టాప్ టెన్‌లో చోటు దక్కించుకోలేదు. ఐసీసీ టెస్ట్ బ్యాట్స్‌మెన్ జాబితాలో టీమిండియా యువ బ్యాట్స్‌మన్ యశస్వి జైస్వాల్ 4వ స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో 101 పరుగులతో అద్భుతమైన సెంచరీ చేసిన జైస్వాల్ ఇప్పుడు 851 పాయింట్లతో 4వ స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలు చేసిన రిషబ్ పంత్ 801 పాయింట్లతో టెస్ట్ బ్యాట్స్‌మెన్ జాబితాలో 7వ స్థానానికి ఎగబాకాడు. ఇది భారత వికెట్ కీపర్ సాధించిన అత్యుత్తమ స్థానం. అంటే.. టీమిండియా నుండి ఏ వికెట్ కీపర్ కూడా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో 800 పాయింట్లకు పైగా సాధించలేదు. ఇప్పుడు పంత్ 801 రేటింగ్‌తో ఏడో స్థానంలో నిలిచాడు. ఐసీసీ టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా కూడా అగ్రస్థానంలో ఉన్నాడు. 376 పాయింట్లతో జడేజా గత కొన్ని నెలలుగా అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగే మిగిలిన మ్యాచ్‌లలో అతను బాగా రాణిస్తే, అతని రేటింగ్ 400 దాటే అవకాశం ఉంది.

## ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇచ్చేందుకు "తమ్ముడు" మూవీకి సెన్సార్ నుంచి 'ఎ' సర్టిఫికెట్ తీసుకున్న ప్రొడ్యూసర్ దిల్ రాజు

"సంక్రాంతికి వస్తున్నాం" బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ "తమ్ముడు". తాజాగా సెన్సార్ కార్యక్రమాలు ముగించుకున్న ఈ సినిమాకు నిర్మాత దిల్ రాజు 'ఎ' సర్టిఫికెట్ ఎంచుకున్నారు. కట్స్ తో ఈ సినిమాకు 'యు/ఎ' సర్టిఫికెట్ లభించేది. అయితే ప్రేక్షకులకు బెస్ట్ థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఇచ్చేందుకు నిర్మాత దిల్ రాజు 'ఎ' సర్టిఫికెట్ తీసుకున్నారు. ఇటీవల "తమ్ముడు" మూవీ కోసం చేసిన ఇంటర్వ్యూస్ లో దిల్ రాజు ఏ తరహా సినిమాలు ప్రేక్షకాదరణ పొందుతున్నాయో స్పష్టంగా చెప్పారు. "సంక్రాంతికి వస్తున్నాం" లాంటి కంప్లీట్ ఎంటర్ టైనర్స్ లేదా సరికొత్త సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇచ్చే సినిమాలకు మాత్రమే ప్రేక్షకులు థియేటర్స్ కు వెళ్తున్నారని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే "తమ్ముడు" సినిమాకు ఒక కొత్త తరహా సినిమాటిక్ అనుభవాన్ని ప్రేక్షకులకు అందించేందుకు కట్స్ లేకుండా 'ఎ' సర్టిఫికెట్ తీసుకునేందుకే దిల్ రాజు మొగ్గుచూపారు.

దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న "తమ్ముడు" సినిమా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.





## రష్మిక మందన్న, రవీంద్ర పుల్లె, అన్‌ఫార్ములా ఫిల్మ్స్ పాన్ ఇండియా మూవీ 'మైసా' ఫియర్స్ ఫస్ట్ లుక్ రిలీజ్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న న్యూ మూవీ యాక్షన్-ప్యాక్డ్ పోస్టర్‌తో నిన్న అనౌన్స్ చేశారు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమా ద్వారా సక్సెస్ ఫుల్ డైరెక్టర్ హను రాఘవపూడి శిష్యుడు రవీంద్ర పుల్లె డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. అజయ్, అనిల్ సయ్యపురెడ్డి ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో హై బడ్జెట్‌తో నిర్మించనున్నారు. సాయి గోపా సహ నిర్మాత.

రష్మిక అభిమానులను, పరిశ్రమను అలరించే ఆసక్తికరమైన అనౌన్స్ మెంట్ పోస్టర్ తర్వాత, పరిశ్రమల నుంచి రష్మిక మందన్న కొలిగ్స్ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. దర్శకుడు హను రాఘవపూడి తెలుగు లుక్, పోస్టర్‌ను లాంచ్ చేశారు. 'కుబేర' కో యాక్టర్ ధనుష్ తమిళ్ పోస్టర్, 'చావా' కో యాక్టర్ విక్కీ కౌశల్ హిందీ పోస్టర్‌ను విడుదల చేశారు. దుల్కర్ సల్మాన్ మలయాళ పోస్టర్‌ను, శివరాజ్ కుమార్ కన్నడ పోస్టర్‌ను విడుదల చేశారు. రష్మిక, మైసా టీంకి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ చిత్రానికి 'మైసా' అనే పవర్ ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ పోస్టర్ "ఇంతకు ముందు ఎప్పుడూ చూడనిది" అనే పదానికి నిర్వచనంలా వుంది. రష్మిక ఫియర్స్ అండ్ ఇంటెన్స్ లుక్ కట్టిపడేసింది.

సాంప్రదాయ చీరలో, ముక్కుపుడక, ఆభరణాలతో రష్మిక ఒక గోండ్ విమెన్ గా కనిపించారు. ఆమె ఇంటెన్స్ లుక్, రక్తపు మరకలున్న రూపం, ఆమె చేతిలో గట్టిగా పట్టుకున్న వెపన్ అన్నీ ఒక పవర్ ఫుల్ మూవీని ప్రామిస్ చేస్తున్నాయి. టైటిల్, ఫస్ట్ లుక్ ప్రాజెక్ట్ క్యురియాసిటీ రేకెత్తించాయి.

"మైసా అనేది రెండు సంవత్సరాల కష్టం ఫలితం. కథ, ప్రపంచం, కళా దృక్పథం, పాత్రలు – ప్రతీ అంశాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాం. ఇప్పుడు ఈ కథను ప్రపంచానికి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాం" అని దర్శకుడు రవీంద్ర పుల్లె తెలిపారు. ఈ సినిమా గోండు తెగల ప్రపంచాన్ని ఆధారంగా చేసుకుని రూపొందిన అద్భుతమైన ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా వుండబోతోంది. " ఓర్పు ఆమె ఆయుధం. ఆమె గర్జన వినిపించేందుకు కాదు... భయపడించేందుకు! రష్మిక మందన్నను మైసా పాత్రలో చూడండి, ఆమె ఫియర్స్ అవతార్ ఇదే' అని నిర్మాణ సంస్థ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది. గత రెండు రోజులుగా సర్ ప్రైజింగ్ ఎనౌన్స్ మెంట్స్, పోస్టర్ రిలీజ్‌లు ప్రేక్షకులు, అభిమానుల్లో భారీ అంచనాలను క్రియేట్ చేసి సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ఈ చిత్రానికి సంబంధించి కీలక సాంకేతిక నిపుణుల వివరాలు వచ్చే వారం తెలియజేయనున్నారు.



## అంకిత్ కొయ్య, మానస చౌదరి జంటగా డైరెక్టర్ గోపీనాథ్ రెడ్డి, యూజీ ప్రొడక్షన్స్ మూవీ "లవ్ జాతర" టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్

అంకిత్ కొయ్య, మానస చౌదరి హీరో హీరోయిన్లుగా యూజీ క్రియేషన్స్ బ్యానర్ లో "సమ్మతమే" ఫేమ్ డైరెక్టర్ గోపీనాథ్ రెడ్డి రూపొందిస్తున్న చిత్రానికి "లవ్ జాతర" టైటిల్ ఖరారు చేశారు. ప్రొడ్యూసర్ కంకణాల ప్రవీణ నిర్మిస్తున్న ఈ చిత్ర టైటిల్ అనౌన్స్ మెంట్ తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఈ రోజు రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తుంటే టైటిల్ కు తగినట్లే కంప్లీట్ రోలర్ కోస్టర్ లవ్ ఎంటర్ టైనర్ గా "లవ్ జాతర" సినిమా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి చేతన్ భరద్వాజ్ మ్యూజిక్ అందిస్తుండగా..సుజాత సిద్ధార్థ్ డీవోపీగా వ్యవహరిస్తున్నారు. "లవ్ జాతర"కు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలోనే మేకర్స్ ఇవ్వబోతున్నారు.



## కిరీటి రెడ్డి, శ్రీలీల, రాధా కృష్ణ, వారాహి చలన చిత్రం 'జూనియర్' కలర్‌ఫుల్ & ఫుల్-ఆన్ ఎంటర్‌టైనింగ్ టీజర్ రిలీజ్

**ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి, రాధా కృష్ణ దర్శకత్వం వహించిన యూత్ ఎంటర్‌టైనర్ జూనియర్‌తో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మించిన ఈ చిత్ర టీజర్ విడుదలైంది.**

ఈ టీజర్ సినిమా టోన్, హిలేరియస్, ఫుల్-ఆన్ ఎంటర్‌టైనింగ్ స్నాప్‌షాట్‌ను అందిస్తుంది. కిరీటి ఒక రిలాక్స్డ్ కాలేజీ కుర్రాడు, మార్క్స్ కంటే హ్యాపినెస్ ని ఇష్టపడతాడు, తన



చుట్టూ ఉన్న వారిని ఆకర్షించే వ్యక్తిత్వం వున్న తను శ్రీలీలాను ఇష్టపతాడు, మొదట గొడవతో మొదలైన జర్నీ మెల్లాగా ఎట్రాక్టివ్ కెమిస్ట్రీగా మారుతుంది. టీజర్ లో కిరీటి అదరగొట్టాడు. తన డ్యాన్స్ మూవ్స్, స్టంట్స్, స్పాట్-ఆన్ కామిక్ టైమింగ్ అద్భుతంగా వున్నాయి. టీజర్ లో కిరీటి చెప్పిన డైలాగులు అదిరిపోయాయి. అందరినీ అలరించేలా వున్నాయి. హీరోయిన్ గా శ్రీలీల కూల్‌గా కనిపించింది. టీజర్ చివరిలో బాస్ పాత్రతో జెనీలియా డిసౌజా కనిపించడం మరింత ఆసక్తికరంగా వుంది. వైవా హర్ష పాత్ర కామిక్ రిలీఫ్ ని ఇచ్చింది. కె.కె. సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉంది. విజువల్స్ చాలా గ్రాండ్ గా వున్నాయి. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అదిరిపోయింది. ఆయన సంగీతం యూత్ ఎనర్జీ, సినిమాటిక్ పంచ్‌తో అలరించింది.ఈ చిత్రానికి రవీందర్ ప్రొడక్షన్ డిజైన్, పీటర్ హెయిన్ హై-ఆక్టేన్ యాక్షన్ కొరియోగ్రఫీ, నిరంజన్ దేవరమనే ఎడిటర్. కళ్యాణ్ చక్రవర్తి త్రిపురనేని రాసిన డైలాగ్స్ ఆకట్టుకున్నాయి. జూనియర్ తెలుగు, కన్నడ, తమిళం, హిందీ, మలయాళ భాషలలో జూలై 18న గ్రాండ్ గా విడుదల కానుంది.

## డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని బాధ్యతగా తీసుకుంటా - హీరో విజయ్ దేవరకొండ

డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని బాధ్యతగా తీసుకుంటానని అన్నారు హీరో విజయ్ దేవరకొండ. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన అతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హీరో రామ్ చరణ్ తో పాటు విజయ్ దేవరకొండ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ – నేను నాదైన ప్రపంచంలో బతుకుతుంటా. బయట ఏం జరుగుతుందో పెద్దగా తెలియదు. విశాఖలో నేను షూటింగ్ చేస్తున్నప్పుడు ఒక పోలీస్ అధికారి డ్రగ్స్ కు వ్యతిరేకంగా బైట్ ఇవ్వమని చెప్పారు. ఆ క్యాంపెయిన్ లో పాల్గొన్నాను. ఆ తర్వాత డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఇంటర్నేషనల్ డే ఉందని తెలిసి ఆశ్చర్యపోయా. కొందరు పోలీస్ అధికారులను అడిగితే వివరాలు చెప్పారు. ఆ వివరాలు తెలుసుకున్న ఈ వ్యసనం గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలి అనిపించింది. అందుకే డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని ఒక బాధ్యతగా తీసుకుంటున్నా. ఒక దేశాన్ని నాశనం చేయాలంటే యుద్ధం చేయాల్సిన అవసరం లేదు. అక్కడి యువతకు మత్తు పదార్థాలు అలవాటు చేస్తే చాలు. మన దేశంలో యువశక్తి ఎక్కువ. అందుకే కొన్ని దేశాలు మన యువతకు మత్తుపదార్థాలు అలవాటు చేసే ప్రయత్నాలు చేస్తున్నాయి. డ్రగ్స్ కు అలవాటు పడితే కోలుకోవడం కష్టం. మీ స్నేహితులు ఎవరికైనా మత్తు అలవాటు ఉంటే వారికి దూరంగా ఉండండి. మనకు జీవితంలో ఆరోగ్యం, డబ్బు, గౌరవం కావాలి. ఈ మూడు ఇవ్వలేని పనులు చేసి ఉపయోగం లేదు. మీ తల్లిదండ్రులకు గౌరవం తెచ్చేలా ప్రవర్తించాలి. అన్నారు.

## హీరో సుహాస్ ' ఓ భామ అయ్యో రామ' చిత్రం నుంచి 'గల్లి స్టెప్ లిరికల్ వీడియో సాంగ్ విడుదల

### ట్రెండింగ్‌గా మారిన హీరో సుహాస్ ఆలపించిన గల్లి స్టెప్ సాంగ్

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 11న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రిలక్ రిలీజ్ కానుంది. కాగా ఈ చిత్రం నుంచి తాజాగా 'గల్లి స్టెప్ లిరికల్ వీడియోను విడుదల చేశారు. 'ఓ మెరుపులా చిందులే వేయారా' అంటూ కొనసాగే ఈ పాటను కథానాయకుడు సుహాస్ ఆలపించడం విశేషం. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించిన ఈ పాటకు సంగీత దర్శకుడు రథన్ స్వరాలు అందించారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ "సుహాస్ ఆలపించిన ఈ మాస్ సాంగ్ నేటి ట్రెండ్‌కు తగిన విధంగా ఉంటుంది. ప్రతి గల్లిలో తీన్‌మార్ సాంగ్‌లా ఈ సాంగ్ సన్సేషన్ క్రియేట్ చేస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. క్యూట్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రత సన్నివేశం ఆడియన్స్‌ను ఎంటర్‌టైన్ చేస్తుంది. హీరో సుహాస్, మాళవిక మధ్య వచ్చే లవ్ సీన్స్ కూడా అలరించే విధంగా ఉంటాయి. సుహాస్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రమిది. తప్పకుండా ఈ చిత్రం అందరికి కొత్త అనుభూతినిస్తుంది. జూలై 11న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. తప్పకుండా నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ నిర్మాత హరీష్ కథ చెప్పగానే క్వాలిటీగా తీద్దామని చెప్పాడు. ఎక్కడా రాజీపడకుండా సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ ప్రొడక్ట్ క్వాలిటీగా రావడానికి ఆయనే కారణం. మణికందన్ ఫోటోగ్రఫీతో ఈ సినిమాను చాలా కలర్‌ఫుల్‌గా మలిచాడు.రథన్ ఈ లవ్‌స్టోరీకి చాలా మంచి సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాలో ఉన్న ఆరుపాటలు వేటికవే అనే విధంగా బ్యూటిఫుల్‌గా ఉంటాయి అన్నారు. ఈ చిత్రంలో ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ అతిథి పాత్రలో కనిపించబోతున్నాడు. మణికందన్ సినిమాటోగ్రఫీని అందిస్తున్న ఈ చిత్రానికి రథన్ సంగీతాన్నిసమాకూరుస్తున్నాడు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నాడు.



## కీర్తి సురేష్ - సుహాస్ నటించిన "ఉప్పు కప్పురంబు" మ్యూజిక్ ఆల్బమ్ విడుదల

భారతదేశంలో ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అయిన ప్రైమ్ వీడియో, తాజా తెలుగు ఒరిజినల్ సినిమా "ఉప్పు కప్పురంబు" ఈ సినిమాలో మ్యూజిక్ ఆల్బమ్‌ను ఈరోజు విడుదల చేసింది. బిలీవ్ ఇండియా లేబుల్ ద్వారా విడుదలైన ఈ ఆల్బమ్‌లో మూడు ప్రత్యేకమైన పాటలు ఉన్నాయి. ఈ పాటలు చిత్రంలో చూపించే చిన్న పట్టణ జీవితం, హాస్యం, భావోద్వేగాలు అన్నింటినీ మనస్సుకు హత్తుకునేలా పాడబడ్డాయి.
సంగీతాన్ని స్వీకార్ అగస్తి అందించగా, పాటల రాతలు రవికృష్ణ విస్సాప్రగడ, ఎస్. అత్తావుర్ రహీం మరియు రఘురాం ద్రోణావజ్జల చేశారు. ఈ పాటలు పాడిన సీన్ రోల్డన్, అనురాగ్ కులకర్ణి ఆంటోని దాసన్, వీళ్ళ గానంతో పాటలు ఇంకా హృద్యంగా మారాయి.ఒకవైపు నోమిలాలా అనే పాట ఉత్సవాన్ని పాడుతుంటే, మరోవైపు యాడున్నావో అనే పాట ఒక తల్లి & బిడ్డ మధ్య దూరాన్ని హృదయాన్ని తాకేలా చూపుతుంది. అలాగే టైటిల్ సాంగ్ ఉప్పు కప్పురంబు పాటలో గ్రామీణ శైలి, ఉల్లాసం, ధైర్యం అన్నీ కలిసి ఉంటాయి.ఈ పాటలు ఇప్పుడు అమెజాన్ మ్యూజిక్, స్పాటిఫై, జియోసావన్, ఆపిల్ మ్యూజిక్ లాంటి ప్రముఖ మ్యూజిక్ యాప్స్‌లో వినేందుకు అందుబాటులో ఉన్నాయి.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756